18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 22 జనవరి 2025
పేజీలు : 15

గణతంత్ర దినోత్సవ వేడుకలకు

# ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి




-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (జనవరి 21)ః వికారాబాద్ జిల్లాగణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ టే లి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మిగతా 3లో

దళారులకు కబ్జాకోరులకు

# అధికార వ్యవస్థ కొమ్ము కాస్తుంది

- ఏకశిల నగర్ ప్లాంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ న్యాయ పోరాటానికి మద్దతు తెలిపిన ఎంపీ ఈటల
- దౌర్జన్యానికి పాల్పడుతున్న సదర్ రియల్ వ్యాపారి అనుచరులపై చేయి చేసుకున్న : ఎంపీ ఈటల రాజేందర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటెల రాజేందర్.

ఘట్‌కేసర్‌రూరల్, మేజర్‌న్యూస్(జనవరి21): పోలీసుల వైఫల్యానికి తోడుగా అవినీతి అధికారుల తో కబ్జాదారులు, అక్రమార్కులు యదేచ్చగా ప్రజలపై ధౌర్జ న్యాలకు పాల్పడుతున్నారని మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ ఈటెల రాజేందర్ మండిపడ్డారు. పోచారం మున్సిపాలిటీ పరిధి కొర్రెముల ఏకశీలా నగర్ ప్లాట్ల యజమానులు గత కొన్ని వారాలుగా చేస్తున్న న్యాయ పోరాటానికి మంగళవారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మద్దతు తెలిపారు. ఇట్టి సమావేశంలో ప్లాట్ల యజమానులు పలువురు వారి గోడు వెళ్ళబోసుకున్నారు. మల్లన్న సాగర్‌లో 5 ఎకరాల భూమి పోగోట్టుకోని వచ్చిన 30లక్షలతో మిగతా 3లో

# సబ్ స్టేషన్లలో ఇద్దరే ?

తీవ్ర జ్వరం ఉన్నా,అత్యవసరం ఉన్నా అనుమతి ఇవ్వరు

- సెలవు ఇవ్వరు.. ప్రత్యామ్నాయం చూపరు..
- ఫోన్లు ఎత్తరు.. పట్టించుకోరు..
- మామిడిపల్లి సబ్ డివిజన్ మహేశ్వరం సెక్షన్‌లోని అధికారుల తీరిది
- సబ్ స్టేషన్లలో ఆర్టిజన్ల ఆవేదన




మహేశ్వరం, మేజర్ న్యూస్ (జనవరి 21): సారూ తీవ్ర జ్వరంతో బాధపడుతున్నాను సెలవు ఇవ్వండి అని సబ్ స్టేషన్ లో పని చేసే ఆర్టిజన్లుఏఈకి పలుమార్లు ఫోన్ చేసిన మొర పెట్టుకున్న పట్టించుకోరు. బంధువులు ఎవరైనా చనిపోయిన సెలవు ఇవ్వరు ఇద్దరిలో ఎవరి ఒకరికి అత్యవసరమైన ఒకరు మాత్రం సచ్చినట్టు విధులు నిర్వహించాల్సిందే. ఉన్నా.. పని చేసే వారికి తెలుస్తుంది. ఆవేధనేంటో.. దీనిలో సబ్ స్టేషన్ నిబంధనల ప్రకారంనలుగురు పనిచేయాల్సి ఉంటుంది. సిబ్బందితక్కువగా ఉన్నారని ముగ్గిరికి కుదించారు. మామిడిపల్లిసబ్ డివిజన్,మహేశ్వరం సెక్షన్ లోని నాగారం, అమీర్ పేట్, కోళ్ళ పడకల్, ఎలక్ట్రానిక్ సిటీ,తుమ్మలూరు మాత్రం ఇద్దరితోనే సబ్ స్టేషన్లునడుస్తున్నాయి. శక్తికి మించిన పని భారంఇద్దరిపై పడుతున్న విషయం అధికారులకు తెలిసినాపట్టించుకోవడం లేదు. సెలవులు లేవు మిగతా 2లో

సంక్షేమ పథకాల అమలు...

# నిరంతర ప్రక్రియ

- కాచారం గ్రామసభలో కలెక్టర్ నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 21) : సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రత్యేకంగా ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం నాడు జిల్లాలో తొలిరోజు జరిగిన గ్రామసభలు విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మిగతా 2లో

శంకరన్న ఎమ్మెల్యే అయితే

# జీర్ణించుకోలేక పోతున్నారు

- పదేళ్లలో దర్గాకు బీఆర్ఎస్ చేసింది శూన్యం
- బాబా సమక్షంలో అక్రమ కేసులు బనాయించారు
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు



కొత్తూరు, మేజర్‌న్యూస్ (జనవరి 21 ) : బడుగు బలహీన వర్గాల నాయకుడు ఎమ్మెల్యేగా గెలిస్తే బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారని, అందుకే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని జహంగీర్ పీర్ దర్గాకు చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు మండిపడ్డారు. మిగతా 2లో



మోస్ట్ వాంటెడ్ క్రిమినల్

# బురాన్ ఉద్దీన్ అరెస్టు

2 లో

- రాజకీయ ప్రముఖులతో దిగిన ఫోటోలు చూపించి కాంట్రాక్టర్లను బురిడీ కొట్టించిన క్రిమినల్
- ఏసీబీ వంటి సెంట్రల్ ఏజెన్సీలో పెండింగ్‌లో ఉన్న పెద్ద కేసులను సైతం డీల్ చేస్తానని నమ్మ బలికిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్


# సంక్షేమ పథకాల అమలు... నిరంతర ప్రక్రియ

***మొదటిపేజీ తరువాయి...*** శంషాబాద్ మండల పరిధిలోని కాచారం గ్రామంలో జరిగిన గ్రామ సభకు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తామని అన్నారు. అయితే తాజాగా జరుగుతున్న గ్రామసభలలో ఎంపిక చేసిన లబ్ధిదారులనే కాకుండా ఈ సంక్షేమ పథకాలు అమలు విధానం నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదే విధంగా సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సంవత్సరానికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఇంకా ఏమైన ఎలాంటి అభ్యంతరాలు ఉంటే వాటిని కూడా పరిగణలోకి తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు.

ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితోపాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జత చేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి భరోసా కల్పించారు. ఈ గ్రామ సభలో రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, తహశీల్దార్ రవీందర్ దత్, పిడి హౌసింగ్ మధుసూదన్ నాయక్, మండల ప్రత్యేక అధికారి మున్నీ, స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోండి

### బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి




బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 21): తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మక చేపట్టిన ఇంద్రమ్మ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బడంగ్పేట్ కమిషనర్ పి. సరస్వతి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు బడంగ్పేట్ నగరపాలక సంస్థ పరిధిలో 11, 13, 14, 15, 16, 17, 18 వార్డులలో రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల కొరకు సంబంధిత వార్డుల వారీగా వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి సభలలో చిగురింత పారిజాత నరసింహారెడ్డి కమిషనర్ సరస్వతి కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఇట్టి విషయాన్ని సమస్త ప్రజలకు తెలియజేస్తూ ఈ యొక్క పథకాలను వినియోగం చేసుకోవాలని బడంగ్ పేట కమిషనర్ పి.సరస్వతి తోపాటు టిపిసిసి ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత కోరారు.

# శంకరన్న ఎమ్మెల్యే అయితే జీర్ణించుకోలేక పోతున్నారు

***మొదటిపేజీ తరువాయి...*** మంగళవారం మండల పరిధిలోని జహంగీర్‌పీర్ దర్గాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నజీర్ మాట్లాడుతూ పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు దర్గా అభివృద్ధి కోసం చేసిందేమి లేదన్నారు. మాస్టర్ ప్లాన్ పేరిట బీఆర్ఎస్ నాయకులు దర్గాలో ఉన్న వ్యాపారులతో ఆటలాడుతకున్నారని, వారి పనుల కారణంగా ఇక్కడ వ్యాపారులు నిద్రలేని రాత్రుళ్లు గడిపారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లుగా ఏమీ చేయని బీఆర్ఎస్ ఎన్నికలు సమీపించిన తరుణంలో దర్గా అభివృద్ధికి 50 ఎకరాలు కేటాయించి రు. 5 0 కోట్లు కేటాయిస్తామని హామీలు ఇవ్వడమే గాక ఏకంగా శిలాఫలకాలు ఏర్పాటు చేశారన్నారు. దర్గా అభివృద్ధికి కేటాయించిన రు. 50 కోట్లు ఎక్కడున్నాయని, ఆ 50 ఎకరాల సంగతి ఏమిటని ప్రశ్నించారు. అభివృద్ధికి మేము వ్యతిరేఖం కాదని బీఆర్ఎస్ నాయకులు వ్యాపారుల గొంతుపై కత్తి పెట్టి తయారు చేసిన ప్లాన్‌కు వ్యతిరేఖమన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే గాంధేయవాదం అవలంబించే పార్టీ అని, పేదల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ అని అన్నారు. అనవరంగా ఇటీవల కొంతమంది నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై లేనిపోని విమర్శలు చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో లాభపడే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. పేదల కోసం పనిచేసే ఎమ్మెల్యేపై నోరుపారేసుకుంటే చూస్తూ ఏరుకోబోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు టెండర్ల ద్వారా దర్గా కాంట్రాక్టు దక్కించుకున్న ఫసీయోద్దీన్ కోటి యాభై లక్షల రూపాయలు చెలిఇంచకుండా ఎగవేశారన్నారు. టెండరు దక్కించుకున్న 3 నెలల్లో సదరు డబ్బులు చెల్లించాలని నిబ్ధనలు ఉన్నా మాజీ వక్ఫ్‌బోర్డు చైర్మెన్ మసీ ఉల్లా పట్టించుకోలేద న్నారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు, వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మెన్, అప్పటి కాంట్రాక్టర్ కుమ్మక్కు కావడంతో కోర్టును ఆశ్రయించామని తెలిపారు. కోర్టు వారుచేసిన పనికి రు. 25 లక్షల జరిమానా విదించిందని అయినా నేటికి సదరు డబ్బులు కట్టకుండా తప్పించుకు తిరుగుతున్నారన్నారు. దర్గా అభివృద్ధి అడ్వయిజరీ కమిటి మాజీ సభ్యులు ఎండి కాలేద్ మాట్లాడుతూ దర్గా ముగింపు ఉత్సవాల్లో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండించారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మైనారిటీలందరికి ఆత్మ బంధువదని గుర్తుచేశారు. గత పాతి కేళ్లుగా మైనారిటీల కోసం వీర్లపల్లి శంకర్ చేసిన కృషిని ఎవ్వరూ మరచిపోరన్నారు. మైనారిటీలంతా ఏకంగా ఉండి దర్గాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటామన్నారు. కొంతమంది నాయకులు మైనారిటీల మధ్య చిచ్చుపెట్టి స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రణాళికలు రూపోందిస్తున్నారని, దర్గా మైనారిటీ సోదరులు వారి ఉచ్చులో పడబోమన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ ఇచ్చినట్లు దర్గా పరిసరాల నుండి బైపాస్ రహదారి, బస్టాండ్, అన్ని వసతుల కల్పన జరిగి తీరుతుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిపై ప్రశ్నిస్తే బాబా సమక్షంలోనే అక్రమంగా ఎస్సి ఎస్టీ కేసులు నమోదు చేయించిన ఘనత ఇక్కడి నాయకులదని మండి పడ్డారు. ఈ సమావేశంలో కాంగ్రె స పార్టీ నాయకులు గ్రామ మాజీ డిప్యూటి సర్పంచ్ శంకర్ నాయక్, సయ్యద్ హబీబ్, మహ్మద్ ఖాజా, సయ్యద్ మహ్మద్, మహ్మద్ సందాని, మహ్మద్ జిలాని, సయ్యద్ రఫిక్, మహ్మద్ వాజిద్, అబ్దుల్ ఖాదర్, మహ్మద్ పాషా, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్లలో ఇద్దరే ?

***మొదటిపేజీ తరువాయి...***

మంచి చెడు కార్యక్రమాలకువెళ్ళాల్సి వస్తే సెలవులు లేని సబ్ స్టేషన్లు ఇవి.అత్యవసరం ఉందని స్థానిక ఏఈకి, ఏడిఈకి ఫోన్‌చేస్తే ఎత్తరు, తిరిగి చేస్తారంటే అధీ లేదు. ఎవరికీచెప్పుకోలేని పరిస్థితుల్లో బిక్కమొహం వేసుకొనివిధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఆ సబ్ స్టేషన్‌వారికి ఏర్పడుతోందని ఆర్టిజన్ల ఆవేదన. మనిషికి 15 రోజుల చొప్పునఇద్దరు సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా విధులునిర్వహిస్తున్నారు. ఇందులో ఉన్న ఒక లైన్ మెన్‌సబ్ స్టేషన్ ఆపరేటర్ గా చేయాలా లేక ఊరిలోకరెంట్ కష్టాలు చూడాలా తెలియని అయోమయపరిస్థితి నెలకొంది.చూపని ప్రత్యామ్నాయం ఆ ఐదు సబ్‌స్టేషన్ లలో ఇద్దరే ఉన్నారని తెలిసిన ఏఈలు,ఏడిఈ పట్టించుకోవడం లేదంటే వారికి విధులు,సిబ్బంది పట్ల అంకిత భావం ఏపాటిదో దీన్ని బట్టేఅర్థం చేసుకోవచ్చు. మనిషికి ఏదో రూపంలో పనిపడుతుంది. ఇలాంటి సమయాలలో సెలవులుఇవ్వకపోతే మనోవేధనల భారినపడి జరగరానిదిజరిగితే బాధ్యులు ఎవరనే ప్రశ్నలుఉత్పన్నమవుతున్నాయి. క్లిష్ట సమయంలోనైనాఅదనపు ఉద్యోగిని సర్దుబాటు చేయలేకపోతున్నారు.సబ్ స్టేషన్ లలో సిబ్బంది కావాలని పై అధికారులవద్ద విన్నవించుకున్న పై అధికారులు పట్టించుకోవడం లేదని వినిపిస్తోంది.ఫోన్లు ఎత్తని అధికారులు విధుల విషయంలోఆటుపోట్లు ఎదురైతే ముందుగా తనపై ఉన్నఅధికారికి సమాచారం చేరవేస్తారు. అందుబాటులోలేనట్లయితే కాస్త పై అధికారికి ఫోన్ చేస్తారు. సిబ్బందిని సర్దుబాటు చేయండనిఅధికారిని అడిగితే మా చేతుల్లో లేదు ప్రభుత్వం చేతుల్లో ఉందని చెపుతారు. యూనియన్లు ఉన్న ఉత్తదే:సిబ్బందికి ఎలాంటి అన్యాయం జరగకుండా చూసుకోవాల్సినయూనియన్ నాయకులు వారి స్వలాభం కోసమేపని చేసుకుంటున్నట్లు కనబడుతోంది.మారుమూల ప్రాంతాల్లో పని చేయరు, చేసేవారికైనా ఇబ్బందులు ఎదురైతే తీర్చేలా లేరు.కష్టాల్లో తోడు ఉండరు. అదనపు పని భారం నుంచివిముక్తిని కలిగిద్దామనే సంకల్పం యూనియన్‌నాయకులలో కనిపించడం లేదు. ఎక్కడేమిదొరుకుతుందా అని వెంపర్లాడడమే తప్ప, సబ్‌స్టేషన్ లలో పూర్తి స్థాయి సిబ్బందిని ఉండేలాచూసేందుకు అధికారులను నిలదీసే సాహసంచేయలేకపోతున్నారనే విమర్శలు సంఘాల సభ్యులనుంచి వినిపిస్తున్నాయి.

## మోస్ట్ వాంటెడ్ క్రిమినల్

# బురాన్ ఉద్దీన్ అరెస్టు



మొయినాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 21) : రాజకీయ ప్రముఖులతో దిగిన ఫోటోలు చూపించి తనకు పెద్ద పెద్ద వారితో పరిచయాలు ఉన్నాయని నమ్మిస్తూ ఏసీబీ, సీబీఐ, ఈడి వంటి సెంట్రల్ ఏజెన్సీలో పెండింగ్ లో ఉన్న పెద్ద పెద్ద కేసులను నేను డీల్ చేయించి పెడతానని, కాంట్రాక్టులు ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసాలకు పాల్పడుతున్న మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ను హత్యాయత్నం కేసులో మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం నాడు రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డీసీపీ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. తోల్ కట్ట రెవెన్యూలోని సర్వే 144లో ఆరెకరాల భూమి విషయంలో షహదా బేగం రసీదుల మధ్య భూ వివాదం కొనసాగుతుంది. రషీద్ తరపున బంజారాహిల్స్ కు చెందిన సయ్యద్ బురాన్

వుద్దీన్ అలియాస్ బురాన్ తన అనుచరులతో కలిసి 2023 మే 9న తోల్ కట్టలోని భూమి వద్దకు వచ్చి చాకులు, తల్వార్ తో హల్ చల్ చేశారు. అడ్డు వచ్చిన వారిపై దాడి చేసి గాయపరిచాడు. దీంతో అప్పట్లో బురాన్ వుద్దీన్ తో పాటు అతని అనుచరులపై అత్యాయత్నం కేసు నమోదయింది. ఈ కేసులో తనను అరెస్టు చేయకుండా హై కోర్టు నుంచి స్టే తీసుకున్నాడు. పోలీసులు ఇటీవల స్టే వికెట్ చేయించి

మూడు నెలలుగా గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు బురాన్ తోపాటు ఈ కేసులో నిండితులైన మరో 8 మందిని పట్టుకోవడానికి ఎస్ ఓ టి మొయినాబాద్ పోలీసులు మూడు నెలలుగా గాలించారు. బంజారాహిల్స్ లోని అతని ఇంటితో పాటు హైదర్ షాకొట్ లోని ఓ ప్లాట్, శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి లో ఓ ఫామ్ హౌస్ ఉన్నాయి. మూడు నెలలుగా పోలీసులు అన్నిచోట్ల వెతుకుతున్నా... తప్పించుకుంటు తిరుగుతున్న బురాన్ ను సోమవారం రాత్రి హైదర్ షా కోట్ ప్లాట్ లో బాత్ రూమ్ లో ఉండగా పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద ఉన్న బెంజ్ కార్ ను స్వాధీనం చేసుకున్నారు. 12 కేసులో నిందితుడుగా ఉన్న బురాన్ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మోసాలకు పాల్పడుతున్నాడు. ఇతడు బురాన్, ఓపి సింగ్, అలియాస్ ఒపిల్ శర్మ పేర్లతో చలామణి అవుతున్నాడు. చాలామంది రాజకీయ ప్రముఖులతో ఫోటోలు దిగుతూ వారంతా నాకు చాలా దగ్గర అనే ఉద్దేశాన్ని క్రియేట్ చేస్తాడు. సీబీఐ, ఈడి, ఏసీబీ వంటి సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ సంస్థల్లో పెండింగ్ లో ఉన్న పెద్దపెద్ద కేసులను డీల్ చేయిస్తానని, కాంట్రాక్టులు ఇప్పిస్తానని మోసం చేస్తుంటాడు. ఇతనిపై హైదరాబాద్ సిటీలో 8 కేసులు, సైబరాబాద్ పరిధిలో 4 కేసులు నమోదయ్యాయి.



### రాహుల్ గాంధీ పీఏను అంటూ...

ఒకసారి ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ పీఏను అంటూ ఢిల్లీ నుంచి ఫోన్ చేయించుకుని జార?ండ్ కు వెళ్ళాడు. అక్కడ స్టేట్ ఆఫీసులో ఉండి సీఎంఓతో మైనింగ్ కాంట్రాక్టు ఇప్పిస్తానని చెప్పాడు. రాహుల్ గాంధీ పీఏనే కదా అని వాళ్ళు విచారణ చేయటంతో పీఏ కాదని తెలిసింది. దాంతో జార?ండ్ పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. అదేవిధంగా ఓ ఐఏఎస్ అధికారిపై ఏసీబీ విచారణ జరుగుతున్న క్రమంలో తాను పీఎంవో ( ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్)లో పని చేస్తానని చెప్పి ఆ కేసులో నుంచి నిన్ను బయట వేస్తానని నమ్మించి రూ.1.50 కోట్లు తీసుకొని సెటప్ క్రియేట్ చేశాడు. సిట్ విచారణ చేస్తున్న క్రమంలో సీబీఐ గుర్తించి అతన్ని సీబీఐ కూడా అరెస్టు చేసింది. హైదరాబాదులో ఓ పారిశ్రామికవేత్త కు నోటీసులు పంపించి ఈడీ నోటీసులు వచ్చాయి. ఈడి అధికారులను నేనే మేనేజ్ చేసుకుంటానంటూ అతని ఢిల్లీ తీసుకెళ్లి పెద్ద హొటల్లో కూర్చోబెట్టి సూట్ వేసుకుని టై కట్టుకొని ఉన్న వ్యక్తులను తీసుకొచ్చి వీళ్లే అధికారులు అంటూ షో చేశాడు. ఈ క్రమంలో అతనిపై అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అరెస్టు చేశారు. ఇలా అతని వద్ద ఉన్న ఫోటోలు చూపిస్తూ రాజకీయ ప్రముఖులను, ప్రజాప్రతినిధులను, ఉపయోగించుకొని మోసాలకు పాల్పడుతున్నాడు. ఈ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బురా నుద్దీన్ ను మొయినాబాద్ పోలీసులు ఎస్ ఓ టీ పోలీసులు కలిసి సోమవారం నాడు పట్టుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందని డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. మొయినాబాద్ పోలీసులను ఎస్ఓటి పోలీసులను ఆయన అభినందించారు.



# దళారులకు కబ్జాకోరులకు అధికార వ్యవస్థ కొమ్ము కాస్తుంది



సదర్ రియల్ వ్యాపారి అనుచరులు పై చెయ్యి చేసుకున్న ఎంపీ ఈటెల రాజేందర్.

**మొదటిపేజీ తరువాయి...** ప్లాటు కొంటె ఇప్పుడు అక్కడ చదును చేసుకోనివ్వడం లేదని ఒక్కరు చెప్పగా, తను గతంలో కొనుగోలు చేసిని ప్లాటులో ఇళ్ళు నిర్మించుకోడానికి భ్యాంకు రుణం తీసుకొని నిర్మించుకుంటే రాత్రికి రాత్రి కూల్చివేతలు చేశారని మరొక్కరు, 35 సంవత్సరాల క్రితం ప్రభుత్వ ఉద్యోగం చేస్తు భ్యాంకు రుణంలో ప్లాట్లు కొనుగోలు చేశామని, సదర్ భూమి యజమానిగా చెప్పుకుంటున్న వ్యక్తి గుండాలను పెట్టి తమను భయబ్రాంతులకు గురిచేస్తున్నారంటూ వారి ఆవేధన వ్యక్తం చేశారు. చివరికి ఎంపీ వస్తున్నారని సమావేశానికి సోమవారం రాత్రి టెంట్ ఏర్పాటు చేస్తుంటే సదర్ రియల్ వ్యాపారి అనుచరులు కొంత మంది మహిళలపై తమపై బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ అధికారులు దళారులకు ఇస్తున్న ప్రాదాన్యత సామాన్య ప్రజలకు ఇవ్వడం లేదని, అధికారుల అండదండతో కొంత మంది రియల్ బ్రోకర్లు పైసా పైసా కూడబెట్టుకొని ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలను నకిలి దస్తావేజులు సృష్టించి ఇబ్బందులకు గురిచేస్తున్న పోలీసులు కనీస రక్షణ కల్పించలేక పోతున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు. చిన్న జిల్లాలుగా చేస్తే అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారనుకుంటే, జిల్లాలు అయిన అధికారులు మాత్రం అందుబాటులో ఉండడం లేదని అన్నారు. అధికారులు ప్రజలకు రక్షణ కల్పించలేనప్పుడు ఒక ఎంపీగా బీజేపీ పార్టీ అండగా ఉంటుందని గుర్తు చేశారు. ప్లాట్ల యజమానులు భయపడాల్సిన అవసరం లేదని, ఈ విషయం ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి, ఇతర ఉన్నత అధికారులకు ప్రజల గోసను వివరిస్తూ లేఖ రాస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, మండల అధ్యక్షుడు బస్వరాజ్ గౌడ్, ప్లాట్ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

**రియల్ వ్యాపారి అనుచరులపై చెయ్యి చేసుకున్న ఎంపీ ఈటెల రాజేందర్**

ఏకశీల నగర్ ప్లాట్ల యజమానులు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఈటెల సమావేశం ముగిసి తిరిగి వెల్తున్న క్రమంలో సమీపంలోని ఓ ఇంటి నిర్మాణం వద్ద కొంత మంది సదర్ రియల్ వ్యాపారి అనుచరులు మధ్యం సీసాలతో సెల్ ఫోన్ ద్వారా దృశ్యాలు చిత్రికరిస్తుండా గమనించి ఏకశీలా నగర్ అసోసియేషన్ సభ్యులు గుర్తించి ఎంపీకి తెల్పడంతో అట్టి నిర్మాణం వద్దకు చేరుకొని అక్కడ ఉన్న ఓ వ్యక్తిపై ఎంపీ చెయ్యి చేసుకున్నారు. నలుగురు వ్యక్తులు ఉండగా ఇద్దరు పారిపోగా మరో ఇద్దరిపై దాడిచేశారు. దీనితో నేడు బాధితులకు మద్దతు తెలపుతుండానే రియల్ వ్యాపారి అనుచరులు గుండా గిరి చేయడం ఎమిటనీ సమావేశం ఏర్పాటు చేసిన వద్ద బీష్మించి ఈటెల కూర్చున్నారు. సంఘటన స్థలానికి పెద్ద ఎత్తున బీజేపీ శ్రేనులు చేరుకున్నారు. ఏసీపీ చక్రపాణి, సిఐ రాజు వర్మ ఆధ్వర్యంలో బందోబస్తీ ఏర్పాటు చేశారు. ఒక పార్లమెంట్ సభ్యునిగా ప్రజలకు మద్దతుగా నిలుస్తుంటే సదర్ వ్యక్తులు గుండా గిరిచేయడం ఏమిటని, ఇది వ్యవస్థల వైఫల్యమే అని మండిపడ్డారు.



సమావేశం ఏర్పాటు చేసిన వద్ద బీష్మించి కూర్చున్న ఎంపీ ఈటెల రాజేందర్.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**మొదటిపేజీ తరువాయి...** కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్ సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమయానికి గ్రామ సభకు రాని స్పెషల్ ఆఫీసరమ్మ

- మేడం కోసం 3 గంటలు వేచి చూసిన గ్రామస్తులు
- పులుసుమామిడి స్పెషల్ ఆఫీసర్, వికారాబాద్ ఎఓ ప్రసన్న లక్ష్మిపై మండిపడిన గ్రామస్తులు



స్పెసల్ ఆఫీసర్, ఏఓ ప్రసన్న లక్ష్మి

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 21): అధికారులు సమయానికి హాజరై సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో గ్రామ సభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాలు జారీ చేసినప్పటికి కింది స్థాయి అధికారులు మాత్రం కలెక్టర్ ఆదేశాలను బేఖాతారు చేస్తున్నారు. కొందరి అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. తాజా ఓ అధికారిని గ్రామ సభకు 3 గంటలు ఆలస్యంగా రావడంతో గ్రామస్తులు ప్రభుత్వ పాలనపై విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని పులుసుమామిడి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు పంచాయతీ కార్యదర్శి రాములు అన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సభకు గ్రామస్తులందరు హాజరు కావాలని ప్రచారం కూడా చేశారు. దీంతో మంగళవారం ఉదయం 9 గం.టలకు గ్రామ పంచాయతీ కార్యాలయానికి గ్రామస్తులు తమ ధరఖాస్తు పత్రాలతో వచ్చారు. ఈ గ్రామ సభకు వివిధ శాఖల అధికారులతో పాటు గ్రామస్తులు అందరు వచ్చినప్పటికి ఆ గ్రామానికి కేటాయించిన స్పెషల్ ఆఫీసర్, మండల ఏఓ ప్రసన్న లక్ష్మి రాకపోవడంతో గ్రామ సభ ప్రారంభం కాలేదు. ఆమె కోసం ఉదయం 9 గం.ల నుండి 12 గం.లకు వరకు గ్రామస్తులు ఎదురు చూశారు. తీరా ఆమె వచ్చేలా లేదని పంచాయతీ కార్యదర్శి రాములు గ్రామ సభను ప్రారంభించి గ్రామస్తుల నుండి ప్రజా పాలన ధరఖాస్తులు ఫారాలను స్వీకరించడం ప్రారంభించాడు. సమావేశం ముగింపు దశలో సమారు 12. గం.టల తరువాతా స్పెషల్ ఆఫీసర్ ప్రసన్న లక్ష్మి హాజరైనారు. దీంతో అధికారిణి నిర్లక్ష్యం పట్ల గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారిణిపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామసభల ద్వారా పారదర్శక సంక్షేమం

- రైతు భరోసా, రేషన్ కార్డులపై కలెక్టర్ గౌతం స్పష్టత



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 21): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలను అర్హులకు చేరవేసే లక్ష్యంతో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామసభలు, వార్డు సభలు ద్వారా పారదర్శకతను పెంచాలని, ప్రజలు ఈ సమావేశాల్లో పాల్గొని తమ అభ్యంతరాలను తెలియజేయాలని ఆయన సూచించారు.

**కలెక్టర్ స్పష్టీకరణ:** రైతు భరోసా పథకం కింద సాగు భూమి ఉన్న రైతులకు ఎకరానికి రూ.12,000 అందజేయబడుతుందని తెలిపారు. సాగు భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వార్షిక రూ.12,000 అందించనున్నట్లు పేర్కొన్నారు.రేషన్ కార్డుల కోసం సమగ్రంగా దరఖాస్తులను పరిశీలించి, అర్హులను గుర్తించామని చెప్పారు.

**ప్రజలకు సూచనలు:** ఈ నెల 26 తర్వాత మండల కార్యాలయాల్లోని సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.గ్రామసభల్లో జాబితాలను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రతి అర్హుడికి పథకాల లబ్ధి చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు.

తూంకుంట, బొమ్మరాశిపేట పర్యటన: తూంకుంట మున్సిపాలిటి ఉప్పర్ పల్లి 2వ వార్డులో జరిగిన వార్డు సభలో కలెక్టర్ మంగళవారం పాల్గొని పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం శామీర్ పేట మండలంలోని బొమ్మరాశిపేట గ్రామసభలో సాగు భూముల నిర్ధారణ, రైతుల లబ్ధి చర్చించారు. సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడి వరకు చేరేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు యాదగిరి, మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, ఎంపీడీఓ మమతా బాయి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రతి పథకానికి అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని కలెక్టర్ గౌతం హామీ ఇచ్చారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 21): కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామానికి చెందిన కొండ అనంతయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మండల కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతునికి పిఎసిఎస్‌లో సభ్యత్వం ఉండడంతో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగలయ్య బాధిత కుటుంబానికి రూ.9వేలు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా బ్లాక్ బి అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తూ రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లయ్య, భరత్ రెడ్డి, స్థానిక నాయకులు కొండా కిష్టయ్య, లాలయ్య, అమృతయ్య, బాలకృష్ణ, వెంకట్ తదితరులు ఉన్నారు.

# ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు

- వికారాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పి ప్రశాంత్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 21): కొత్త టెక్నిక్‌లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారని వికారాబాద్‌సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పి ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి నూతన స్కీంల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముం దన్నారు. మనల్ని నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే వారి ప. మన ఆశ, అత్యాశ వారి ఆయుధాలుకాబట్టి ఇలాంటి నేరాల పట్ల, మొబైల్ ఫోన్లను చూసే మనకువాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈమెయిల్, ఫోన్ కాల్‌ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగకండి, తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ఒకవేళ అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌కి గానీ సమాచారం అందిచాలన్నారు. ఆలస్యం విషం, అత్యాశ కొంప ముంచుతుందనే నానుడులను మనసా వాచా కర్మణా నమ్మండి" అని వికారాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, డిఎస్పీ, శ్రీ ప్రశాంత్ రెడ్డి తెలిపారు.



# కేటీఆర్‌కు పట్టపగలే చుక్కలు చూపెడుతున్న సీఎం

## ▶▶ జీతాలు తీసుకుని ఫాంహౌజ్‌లో పండుకునే వారు అవసరమా ▶▶ అధికారంలో ఉన్నప్పుడు రైతులు గుర్తుకు రాలేదు ▶▶ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 21) : పదేళ్ల పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసి పాలించిన కేటిఆర్, కేసిఆర్ , హరీష్ రావులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టపగలే చుక్కలు చూపెడుతున్నారని షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్బంగా బీఆర్ఎస్ నాయకుడు కేటిఆర్ రంగారెడ్డి జిల్లా షాబాద్ వేదికగా ఇటీవల జరిగిన రైతు ధర్నాలో ఆయన చేసిన ప్రసంగంపై విమర్శలు గుప్పించారు. ప్రజలకు మాయమాటలు చెప్పి ఇచ్చిన హామీలను మరచిన బీఆర్ఎస్ నాయకులు నేడు ప్రజల ముందు మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు గుర్తురాని రైతులు నేడు వారికి గుర్తుకు రావడం ఆలోచించాల్సిన విషయమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ దేశం మొత్తంగా ఉన్న రైతులకు ఋణమాఫీ చేశారని గుర్తుచేశారు. అదే తరహాలో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని రైతులందరికీ రు.2 లక్షల ఋణమాఫీ చేశారన్నారు. సాంకేతిక సమస్యల వల్ల పది శాతం మందికి అక్కడక్కడా ఋణమాఫీ జరగలేదని, త్వరలోనే వారికి అందుతుందన్నారు. ఇప్పటికే 21 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం రైతుల ఖాతాలో ఋణమాఫీ కింద బ్యాంకులకు చెల్లించిందని తెలిపారు. ఇదంతా చూసి ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పట్టపగలే బీఆర్ఎస్ నాయకులకు చుక్కలు చూపిస్తున్నాడని అన్నారు. దరణిని తీసువచ్చి రైతులందరిని ఇబ్బందులకు గురిచేసిన బీఆర్ఎస్ నాయకులు తట్టా బుట్టా చదురుకుని పోయే కాలం దాపురించిందన్నారు. రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీల కాలం చెల్లిపోయిందని, బీఆర్ఎస్, బీజేపి నాటకాలను తెలంగాణ ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారన్నారు. శాసన సభకు ఎన్నికై ప్రజల సొమ్మును జీతంగా తీసుకుంటూ కేసిఆర్ ప్రతిపక్ష పాత్ర పోషించకుండా ఫాంహౌజ్‌లో ఎంజాయ్ చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి నాయకులు తెలంగాణ ప్రజలకు అవసరమా అని ప్రశ్నించారు.

ఇక నుండి నో బైపాస్...

ఎంతో కాలంగా హదరాబాద్ నుండి మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, కర్నూల్, కొల్లాపూర్‌కు వెళ్లే బస్సులు షాద్‌నగర్ పట్టణంలోని వెల్లకుండా బైపాస్ లో మీదుగా వెలుతున్నాయి. ఈ విషయమై ప్రజల నుండి పలు మార్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతులు అందాయి. ప్రజా రవాణా సమస్యలు తీర్చేందుకు గాను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చోరవ తీసుకుని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఆర్టీసి రీజనల్ మేనేజర్ లతో సంప్రదింపులు జరిపి 15 బస్సులను బైపాస్ నుండి కాకుండా పట్టణంలోపల నుండి నడిపే విదంగా చర్యలు తీసుకున్నారని బాబర్ ఖాన్ తెలిపారు. బుదవారం నుండి షాద్‌నగర్ ప్రజలకు ఈ సేవలు అందుబాటులోనికి రానున్నాయని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జెండా ఊపి బస్సు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్ మాట్లాడుతూ ఇటీవల కేటిఆర్ చేసింది రైతులకోసం దర్నా కార్యక్ర మంలా లేదని సినిమా షూటింగ్‌ను తలపించే విదంగా ఏదో విజయోత్సవ సంబరాలు చేస్తున్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లాలోని మిర్చి రైతులకు బేడీలు వేసి జైళ్లకు పంపిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజాదనం పూర్తిగా వృదా చేశారని , పెట్రోల్ బంకులు, వెంచర్లు, గుట్టలు, రోడ్లకు రైతుబందు ఇచ్చి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సాగు చేసిన రైతులకు రైతు భరోసా అందుతుందన్నారు. వేలాదిమంది రైతుల ఆత్మహత్యలకు బీఆర్ఎస్ పాలనే కారణమన్నారు. బీఆర్ఎస్ హయాంలో 40 వేల రేషన్ కార్టులను తీసివేశారని, కాంగ్రెస్ అర్హులైన వారికి రేషన్ కార్డులు అందిస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రె స్ నాయకులు మార్కెట్ కమిటీ డైరక్టర్ మల్లేష్ వీర్లపల్లి మహబూబ్, గంగనమోని సత్తయ్య, బచ్చలి నరేష్, ఖదీర్, రమేశ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు : డీపీవో సురేష్‌మోహన్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 21) ః అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డీపీవో సురేష్‌మోహన్ అన్నారు. చేవెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజాపాలనలో భాగంగా రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా వంటి పథకాలను అర్హులకు అందించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు, అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. గ్రామ సభలో ప్రజలు పాల్గొని దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. రేషన్‌కార్డులో తప్పుఒప్పులు, కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకునేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 26 నుంచి ప్రభుత్వ పథకాలు ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించి లబ్దిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈసమావేశంలో ఎంపీడీవో హిమబింధు, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, మాజీ ఎంపీటీసీలు సున్నపు వసంతం, గుండాల రాములు, నాయకులు గంగి యాదయ్య, నారాయణ, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# మాదాపూర్‌లో ముగిసిన క్రికెట్ లీగ్ పోటీలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 21): కందుకూరు మండలంలోని మాదాపూర్ క్రికెట్ లీగ్ పోటీలు ముగిసాయి. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని క్రీడా పోటీలు నిర్వహించగా విజేతగా నిలిచిన చత్రపతి జట్టుకు చేగూరి పోచమ్మ, జంగయ్య మనవలు 22,222 వేల రూపాయల నగదు బహుమతి అందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన శివసేన జట్టుకు మాజీ సర్పంచ్ మంద సాయిలు 11,111 వేల రూపాయలు నగదు బహుమతి అందించారు. క్రీడాపోటీలకు చేగూరి అంజయ్య, బాలేందర్, బత్తుల జంగయ్య, పొల్కంపల్లి రాజు, చేగూరి మల్లేష్‌లు సహకారం అందించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్లు మంద వీరస్వామి, వంగపల్లి అనిల్, దాస్, యువకులు పాల్గొన్నారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే గ్రామసభల లక్ష్యం

## ▶▶ నేడు అవురుపల్లి గ్రామసభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి హాజరు ▶▶ ప్రభుత్వ పథకాలకు దరకాస్తు చేసుకున్నవారే కాకుండ కాంగ్రెస్ శ్రేణులంతా హాజరై విజయవంతం చేయాలి : మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 21): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ప్రతి హామిని తూచా తప్పక అమలుచేస్తుందని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా మండలవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించి ప్రజలందరి సమక్షంలో పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు మంగళవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే గ్యారెంటీ పథకాలతో పాటు ఏకకాలంలో 2లక్షల రూపాయల లోపు రైతురుణమాఫీని సమర్ధవంతంగా అమలుచేయగా ఈనెల 26 నుండి రైతుభరోసా పథకం ద్వారా అర్హులైన రైతులందరికి ఎకరాకు రెండు పంటలకు కలిపి 12వేలు చెల్లించడం జరుగుతుందని, అదేవిధంగా కౌలురైతులు, వ్యవసాయకూలీల ప్రయోజనార్థం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇండ్లులేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, కొత్త రేషన్‌కార్డుల మంజూరు వంటి బృహత్తర పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడానికి అధికారయంత్రాంగం ఈనెల 21 నుండి 23వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. బుధవారం అవురుపల్లి గ్రామంలో ఉదయం 9గంటలకు ప్రారంభమయ్యే గ్రామసభకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వివరించారు. ఈ కార్యక్రమానికి సంక్షేమ పథకాలకు దరకాస్తు చేసుకున్న పేదలే కాకుండ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నార్సింగి మున్సిపాలిటీలో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్




గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 21) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల వార్డు కార్యాలయం, నార్సింగి ప్రైమరీ స్కూల్, కోకాపేట్ కమ్యూనిటీ హాల్, మీర్జాగూడ వార్డు కార్యాలయంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మేరకు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి వార్డు ప్రజలకు పలు విషయాలను వివరించారు. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, దరఖాస్తుదారుల జాబితాను చదివి వినిపించారు. జాబితాలో లేని వారి నుంచి నూతన రేషన్ కార్డుకోసం, రేషన్ కార్డుల కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుడానికి ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతన పెన్షన్ కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ గోపాల విజయ్, కౌన్సిలర్ అరికె దుర్గేష్‌యాదవ్, గంగిడి శివారెడ్డి, జీ.అరుణ జ్యోతి, జీ.వెంకటేష్ యాదవ్, లంకల పద్మ, కుతాటి నరేష్, వివిధ పార్టీ నాయకులు, తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అమలు చేసే పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్

బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 21): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా ఈనెల 21వ తేదీ నుండి 23వ తేదీ వరకు మీర్పేట్ నగరపాలక సంస్థ పట్టణ పరిధిలోని 46 వార్డులలో వార్డు సభలు నిర్వహించతున్నామని 21వ తేదీన ఒకటి, రెండు, మూడు, 8, 9,10, 15, 16, 17, 22, 23, 24,29, 30, 31, 36, 37, 38, 43, 44, మంగళవారం 20 వార్డులలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని మీర్పేట్ నగరపాలక కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఇదేవిధంగా 14 వార్డులలో గురువారం 12 వార్డులలో వార్డు సభలను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ నగరపాలక సంస్థ సభలు స్థానిక కార్పొరేటర్ల అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి వార్డు సభల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు లబ్ధిదారులు అర్హుల లిస్టులను ప్రకటించి కొత్త దరఖాస్తులు కూడా తీసుకోవడం జరుగుతుందని ఇట్టి ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకొని వారు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ




ప్రతిష్టాత్మక చేపట్టిన పథకాల అమల్లో అర్హులైన లబ్ధిదారులందరికీ అందాలనే ఉద్దేశంతో ఆదేశానుసారంగా ఇట్టి వార్డు సభలలో మేయర్ కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మేనేజర్, ఆర్ వో, వార్డు అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.

# గ్రామ సభలో దరఖాస్తు చేసుకోండి

**● కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా నిరంతర ప్రక్రియ ● ఎమ్మార్వో అంజయ్య**

యాలాల మేజర్ న్యూస్ (జనవరి 21)ః మండలం పరిధిలో పలు గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న రైతు భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాల కోసం అర్హులను గుర్తించేందుకు ఏర్పాటు చేసిన గ్రామసభలు గ్రామలలో ప్రారంభయ్యాయి. ఎమ్మార్వో సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలులో ప్రజలు ఆందోళన చెందవద్దని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక ఇది నిరంతర ప్రక్రియ అన్నారు ప్రభుత్వం పేద ప్రజలను క్షేత్రస్థాయిలో విచారణ మండలంలోని ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలు దేవనూర్, బాణపూర్,జుంటుపల్లి,కొకట్, ముద్దాయిపేట్ గ్రామసభలు నిర్వహించగా పలుచోట్ల అధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో లబ్ధిదారుల పేర్లు



లిస్టులో రాకపోవడంతో అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ అధికారులను నిలదీశారు,గ్రామంలో పలువురు లబ్ధిదారులు గ్రామ సభలో ఉన్న అధికారులతో మాట్లాడుతుండగా వారు ఆ సమయంలో అక్కడి నుంచి వెళ్లిపోవడంపై గ్రామ ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు,ఈకార్యక్రమంలో దేవనూర్ ఎమ్మార్వో అంజయ్య, డిప్యూటీ ఎమ్మార్వో నరేష్ గౌడ్,ఆర్ఐ శివ చరణ్,ఏపీఓ జనార్దన్,శ్రీనివాస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో రసభసగా గ్రామసభలు



లక్ష్మాపూర్ గ్రామసభలో మాట్లాడుతున్న తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 21)ః రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా తూము కుంట మున్సిపాలిటీ, శామీర్ పేట, మూడు చింతలపల్లి మండలలో పలు గ్రామాల్లో,వార్డుల్లో మంగళ వారం గ్రామసభలు నిర్వహించారు. 6 గ్యారంటీలలో భాగంగా నాలుగు పథకాల అమలు గురించి అధికారు లు గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నాలుగు గ్యారెంటీలు (ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా) లో ఎంపికైన లబ్ధిదారుల పేరులను గ్రామసభ లో అధికారులు చదివి వినిపించారు. ఏమైనా అవకతవకలు జరుగుతే గ్రామస్తులు తెలియజేయాలని కోరారు. కొన్ని గ్రామాల్లో ఇండ్లు ఉన్న వారికే మళ్లీ ఇందిరమ్మ ఇండ్లు వచ్చా యని, నిరుపేద కుటుంబాల కు అర్హులైన వారికి వర్తించ లేదని అధికారులు నాయకు లతో ప్రజలు ఒక్క సారిగా వాగ్వాదానికి దిగారు. దీంతో కొన్ని గ్రామలలో గ్రామ సభలు రసాభాసగా జరిగా యి. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అధికారులు అధికార పార్టీ నాయకులు ప్రజలకు నచ్చ చెప్పారు.



ప్రజలకు నచ్చచెప్పుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింగ్ యాదవ్

ఈ కార్యక్రమాలలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, తూముకుంట మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు, కమిషనర్ వెంకట గోపాల్, తాసిల్దార్‌లు వెంకట నరసింహారెడ్డి, యాదగిరి రెడ్డి, ఎంపీడీవోలు మమతాబాయి,మూడు చింతలపల్లి మండల డిప్యూటీ తాసిల్దార్ నాగజ్యోతి, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అధికారులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

మోమినపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 21)ః అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పత కాలు అందుతాయని, సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగు తుందని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అన్నారు. మంగళవారం మోమిన్పేట్ మండలం మేకవనం పల్లి గ్రామం లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని ,ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు.

ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఎలాంటి అభ్యంతరాలు లేకుండా గ్రామ సభ వీటికి ఆమోదం తెలిపింది. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరిస్తామన్నారు. ఈ గ్రామ సభలో స్పెషల్ అధికారి సదానందం, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఏంపిడిఓ విజయలక్ష్మి,పంచాయతి సెక్రటరి సుగుణ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రథం సంస్థ అద్వర్యంలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కార్యక్రమం



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 21)ః దోమ మండలపరిధిలోని మల్లేపల్లిగ్రామంలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు వారి ఆలోచన విధానాల మేరకు అందుబాటులో ఉన్న సామాగ్రి సహాయంతో వివిధ రకాల క్రియేటివిటీ కనబరిచారు. తంబు ఆర్ట్, హ్యాండ్ ఆర్ట్, లీవ్స్ ప్రింటింగ్, వెజిటేబుల్ ఆర్ట్ మొదలగు ఆలోచనలతో వారికి తెలియకుండానే ఒక రూపాన్ని తీసుకొచ్చారు. వారిలోని సృజనాత్మకతను మేళా రూపంలో ప్రజెంటేషన్ చేయడం జరిగింది. అదేవిధంగా పిల్లలు చేస్తున్నటువంటి ఈ యొక్క కృత్యానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం సపోర్టుగా నిలిచి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 1 వ తరగతి నుండి 8వ తరగతి వరకు గల పిల్లలు వారి యొక్క తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది అని మండల కో ఆర్డినేటర్ పి.మురళీకృష్ణ పేర్కొన్నారు.

## ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి





దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 21)ః దోమ మండలపరిధిలో ని శివారెడ్డి పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ళు,రైతు భరోసా,ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులకు సంబంధించిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందజేయాలని సంకల్పంతో ప్రజాపాలన గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా నిరుద్యోగులకు శుభవార్త

**● జనవరి 23న యల్లంపేటలో జాబ్ మేళా**

**● జిల్లా ఉపాధి కల్పనా శాఖ అధికారిణి యం. రాధిక**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి, 21):మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు యల్లంపేటలోని కోర్టేవా అగ్రిసైన్స్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నారు. నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాధిక తెలిపారు. జాబ్ మేళాలో కంపెనీ వివరాలు:కంపెనీ పేరు: కోర్టేవా అగ్రిసైన్స్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ఉద్యోగాల వివరాలు:1. మిషన్ ఆపరేటర్స్2. ప్రాసెసింగ్ ఆపరేటర్3. డ్రాయింగ్ ఆపరేటర్4. డేటా ఎంట్రీ సిస్టమ్ ఆపరేటర్అర్హతలు: పదవ తరగతి, ఇంటర్,ఐటీఐ, డిప్లొమా,బీ.టెక్ లేదా ఏదైనా డిగ్రీజీతం: రూ. 16,000/- నుండి రూ. 20,000/- వరకు నెలకుదరఖాస్తు www.nic.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకుని, ఉదయం 11 గంటలకు వ్యక్తిగతంగా హాజరై, సంబంధిత కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధులతో ఇంటర్వ్యూలో పాల్గొనవచ్చు. మరింత సమాచారం కోసం ఈ ఫోన్.నం. లలో 9866465024, 7386809422, 9000323417, 9177843463. సంప్రదించగలరని పేర్కొన్నారు.

## కేశవరంలో ఘనంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర

**● జాతరలో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 21)ః మూడు చింతలపల్లి మం డలం కేశవరం గ్రామం లో మంగళవారం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం ఘనం గా నిర్వహించారు. ఈ కళ్యాణానికి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి విచ్చేసి ఆలయంలో దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డోలు వాయించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అనిత లాలయ్య, మండల బీ ఆర్ ఎస్ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు బి.భాస్కర్ యాదవ్, మురళి గౌడ్, బలరాం గౌడ్, వంగ వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, అనిల్ రెడ్డి భూమేష్ గౌడ్, లక్ష్మీనారాయణ, నవీన్,వై. బాలేష్ గౌడ్ క్యాసరం శ్రీనివాస్ చారి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామసభలు

- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత
- పిఏసిఎస్ చైర్మెన్ వెదిరె హన్మంత్ రెడ్డి
- పాల్గొన్న ఎంపిడివో, తహసీల్దార్



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 21) : అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే గ్రామసభల ఉద్దేశమని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత పేర్కొన్నారు. మంగళవారం లింగంపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈ నెల 26 తేది నుంచి అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలన, కుల గణన సర్వేలో భాగంగా సేకరించిన అప్లికేషన్స్‌తో పాటు, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అబ్దిదారుల వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్దిదారుల వివరాలను గ్రామసభలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కూడా అతికించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని సూచించారు.



పిఏసిఎస్ చైర్మెన్ వెదిరె హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 15ఏళ్ల తర్వాత రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. 15 ఏళ్లుగా ఎంతోమంది రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని, వారి కల నెరవేరబోతున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాలశంకర్, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, ఎంపివో ఉమారాణి, మండల వ్యవసాయ అధికారి కృష్ణ మోహన్, ఏపీవో వీరాంజనేయులు, పిఏసిఎస్ డైరెక్టర్‌లు రాంరెడ్డి, జెనిగె వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సునీల్ కుమార్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కేసారంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 21) ః చేవెళ్ల మండల పరిధిలోని కేసారం గ్రామంలో ఎల్లమ్మ తల్లి బోనాలు మంగళవారం గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ బోనాల ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్దలతో పండుగలు జరుపుకోవాలని సూచించారు. పండుగలు ప్రశాంతంగా జరుపుకుంటే స్నేహసంబంధాలు మెరుగుపడుతాయన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఇంద్రసేనారెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, మహేందర్‌రెడ్డి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 21): భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు 4వ రాష్ట్ర మహాసభలను ఈనెల 25న సంగారెడ్డి పిఎస్ఆర్ గ్రౌండ్స్‌లో నిర్వహించడం జరుగుతున్నట్లు సిపిఐఎం మాడ్గుల మండల కార్యదర్శి పులికంటి రమేష్ తెలిపారు. ఈ మేరకు సిపిఐఎం రాష్ట్ర మహాసభలకు సంబంధించి రూపొందించిన ప్రచార వాల్‌పోస్టర్లు, కరపత్రాలను మంగళవారం మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆ పార్టీ నాయకులతో కలిసి రమేష్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల కమిటి సభ్యులు కట్ట అంజయ్య, గజ్జ అంజయ్య, సుగురు శ్రీను, నాయకులు నర్సింహ్మ, శ్రీను, డొంకి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# వాళ్లలా చందాలు..దందాలు చేయలేదు..!

- బాధ్యతగా పనిచేశాం, గ్రంథాలయాలు నిర్మించాం
- మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ లక్ష్మినర్సింహ్మా రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 21) : కాంగ్రెస్ నాయకుల వలె పాడుబడిన గ్రంథాలయాల్లో కూర్చుని చందాలు, రియల్ దందాలు చేయలేదని బాధ్యతగా పనిచేసి అందరికీ అవసరమయ్యే విధంగా నూతన గ్రంథాలయాలు నిర్మించామని మాజీ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ లక్ష్మినర్సింహ్మా రెడ్డి విమర్శించారు. మంగళవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ గ్రంథాలయ కమిటీ సభ్యులతో కలిసి విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో అదునాతనమైన గ్రంథాలయాలను నిర్మించుకోగలిగామన్నారు. బీఆర్ఎస్ అధికారంలోనికి రాకముందు షాద్‌నగర్ గ్రంథాలయంలో వర్షం పడిందంటే చాలు జల్లులు కురిసేవని, ఇక అక్కడ తిష్టవేసిన నాయకులు చందాలు, వారి రియల్ దందాలను ఆ గ్రంథాలయ కేంద్రాలుగా నడిపే వారన్నారు. షాద్‌నగర్ పట్టణంలో నూతన గ్రంథాలయ భవనానికి రు.4 కోట్లు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మంజూరు చేయించడమే గాకుండా స్థలం సరిపోకపోడంతో చొరవ తీసుకుని భవనం పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. అదేవిదంగా కొందుర్గు మండల కేంద్రంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి స్థలం లేకపోవడంతో అప్పటి ఎమ్మెల్యే చొరవ తీసుకుని శ్రీనివాస్ గుప్తా అనే వ్యక్తిని సంప్రదించగా 671 గజాల కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని గ్రంథాలయ భవన నిర్మాణం కోసం ఆ దాత రిజిస్టర్ చేసి ఇచ్చారన్నారు. కొందుర్గు మండల కేంద్రంలో నిర్మించబోయే భవనానికి కోటి 20 లక్షల మంజూరి లబించినప్పటికి అదునాతన భవనం కోసం మరిన్ని నిదులు కావాలని మాజీ ఎమ్మెల్యే అప్పటి విద్యాశాఖ మంత్రిని కోరడం జరిగిందన్నారు. అదేవిదంగా కేశంపేట గ్రంథాలయానికి రు10 లక్షలతో మరమ్మత్తులు, కొత్తూరు మండల కేంద్రంలో రు.98 లక్షలతో గ్రంథాలయ భవనం నిర్మించామని చెప్పుకొచ్చారు. కొందరు కాంగ్రెస్ నాయకులు గ్రంథాలయ భవన నిర్మాణం కాంగ్రెస హయాంలోనే జరిగిందని సామాజిక మాద్యమాల్లో పెట్టి తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారులం కాబట్టే త మకు పదవుల బాద్యతలు అప్పజెప్పారని అన్నారు. అనుచరులకే పదువుల ఇచ్చారనేది అవాస్తవ మని కొట్టి పారేశారు. ఈ సమావేశంలో మాజీ గ్రంథాలయ కమిటీ సభ్యులు అందె మహేశ్వర్, గాదె సుధాకర్, అందె జంగరాజ్, అల్లాడ శేఖర్, గడ్డం ఆంజనేయులు, మహ్మద్ సలీమ్, జగన్, అబ్దుల్ రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

★కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ★క్లస్టర్ ఇంచార్జీ అధికారుల ఆద్వర్యంలో 13 గ్రామ పంచాయతీలో గ్రామ సభలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 21): అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరు ఆందోళన చెందవద్దని కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు సంబంధించి 21 నుండి 24 వరకు జరిగే గ్రామ సభలలో భాగంగా మంగళవారం మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో క్లస్టర్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో సరిత తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఆహార భద్రత కారుల అర్హుల జాబితాను చదివి వినిపించడం జరిగిందని, జాబితాలో పేరు లేని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ అధికారులు, ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మకమిటీ సభ్యులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# కుమారుడి పుట్టినరోజున అంగన్‌వాడీ చిన్నారులకు విద్యాసామాగ్రి పంపిణీ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 21): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బావండ్లపల్లి కోటయ్య (కోటి) కుమారుడు కియాన్స్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రం టీచర్లు అంజనమ్మ, చిన్నారుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మాడ్గుల మాజీ జడ్‌పిటిసి పగడాల రవితేజ, హనుమాన్ దేవాలయకమిటి చైర్మన్ పగడాల వెంకటయ్య (ధర్మ) యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడ్డు యాదయ్య, ఇర్విన్ యూత్ కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు మామిడి శివగౌడ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చిన్నారి కియాన్స్ జన్మదిన కేక్‌ను కట్‌చేయించి తమకుమారుడి పుట్టినరోజును పురస్కరించుకొని అంగన్‌వాడీ చిన్నారులకు విదాయ సామాగ్రిని పంపిణీ చేసిన బావండ్లపల్లి కోటయ్య దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్థులు, అంగన్‌వాడీ చిన్నారులు పాల్గొన్నారు.

# పోతుగల్‌లో గ్రామసభ

పాల్గొన్న సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి



షాబాద్ మేజర్ న్యూస్ ( జనవరి 21 ) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. ఇందిరమ్మ ఇల్లు మరియు రేషన్ కార్డులు జారీ పథకాలు పారదర్శకంగా అమలు చేయుటకు సంబంధించి షాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామసభలో అధికారుల గ్రామసభలు నిర్వహించడం జరిగింది. సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, గ్రామసభలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీ జనరల్ సెక్రెటరీ పామెన భార్గవ్ రామ్, మద్దూరి మల్లేష్, పామేన నర్సింలు,ఎస్ డి అయూబ్, కృష్ణారెడ్డి, దయానంద్, పీరంపల్లి యాదయ్య, నాగర్ కుంట మహేందర్ గౌడ్,స్పెషల్ ఆఫీసర్ పరమేశ్వర్, పంచాయతీ సెక్రెటరీ అశోక్, ఏఈవో లలిత, సూపర్వైజర్ సృజన, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# స్మశానవాటికకు దారి కల్పించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌ను కోరిన మాజీ సర్పంచ్ ఆంజనేయులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 21) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 12 వ వార్డు స్మశానవాటిక కు దారిని కల్పించాలని మాజీ సర్పంచ్ ఆంజనేయులు రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్‌ను కోరారు. ఈ మేరకు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు స్మశానవాటికకు వెళ్లేందుకు అనేక అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు...

- పీర్జాదిగూడ కమీషనర్ టిఎస్ఎన్. త్రిలేశ్వర్ రావు



మేడిపల్లి, మేజర్ న్యూస్ (జనవరి 21):రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన సంక్షేమ పథకాల మంజూరిలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక జరుగుతుందని పీర్జాదిగూడ కమీషనర్ త్రిలేశ్వర్రావు స్పష్టం చేశారు. మంగళవారం నగర పాలక సంస్థ పరిధిలో 1.2.6.7.11.12.16.17.21.22 డివిజన్లలో వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు. రైతు భరోస మంజూరి పట్ల ప్రజలు ఏలాంటి అపోహాలకు గురుకావద్దని,ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజాపాలనలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల ప్రకారం లబ్దిదారుల ఎంపిక పక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు.అన్ని సమావేశాలలో సంక్షేమ పథకాల దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితాను అధికారులు చదివి వినిపించారు. బుధవారం 3.4.8.9.13.14.18.19.23.24 డివిజన్లలో సభలు నిర్వహించనున్నట్లు కమీషనర్ తెలిపారు.



## ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ...

- డైరీని ఆవిష్కరించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి




ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడిపల్లి,మేజర్ న్యూస్ (జనవరి 21):
ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపోందించిన 2025 నూతన డైరీని మంగళవారం మల్కాజ్గిరి ఎంపి ఈటెల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆవిష్కరించారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరీ గత 14 సంవత్సరాల నుండి రూపొందిస్తున్నా మని బిల్డర్స్ తెలిపారు.ఈ సందర్భంగా పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ వెంకట్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్కి పలు సమస్యలు వివరించారు. మేడిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న కమిషనరేట్ వైపు వెళ్లడానికి ఫ్లైఓవర్ దగ్గర అండర్ పాస్ ఏర్పాటు చేయాలని, చెంగిచెర్ల క్రాస్ రోడ్డు నుండి చర్లపల్లి రైల్వే స్టేషన్ వరకు రోడ్డు త్వరగా పూర్తి చేయాలని, వక్స్ సమస్య పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి. ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శాడగొండ కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుల సత్యనారాయణ, కోశాధికారి చేగురి మురళి, చైర్మన్ రమేష్, అడ్వైజర్ రమేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి. బిల్డర్ సభ్యులు, తదితరులు పాల్గోన్నారు.



ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన డైరీ ఆవిష్కరిస్తున్న మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్

# గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలు ప్రశాంతం




తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 21)ః తాండూరు మండల పరిధిలోని 11 గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన గ్రామసభలు విజయవంతం అయ్యాయని ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు పేర్కొన్నారు. మండల పరిధిలోని అల్లాపూర్, గోనూర్ వీరిశెట్టిపల్లి, అల్లాపూర్ కొత్తలాపూర్, మల్కాపూర్, ఎల్మా కన్య, గుంత బాసుపల్లి వీర్ షాట్ పల్లి రాంపూర్ మీది తండా, అంగడిపేట, గ్రామాలలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకున్న కుండా ప్రజా పాలన గ్రామసభలు విజయవంతంగా కొనసాగేయని అధికారులు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలలో అర్హులైన వారి పేర్లను ప్రత్యేక అధికారి చదివి గ్రామ ప్రజలకు వినిపించారు. అందులో ఎలాంటి తప్పులు గాని అనర్హులుగా ఉంటే వెంటనే అధికారులకు చెప్పాలని పేర్కొన్నారు, అంతేకాకుండా అర్హులుగా ఉండి రాని వారి పేర్లను మరొకసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో




డిప్యూటీ తాసిల్దార్ సందీప్, వ్యవసాయ అధికారి కొమరయ్య, టీపీ అసిస్టెంట్ మల్లికార్జున్, అసిస్టెంట్ ఏఈవో శ్రవణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఫక్రోజీ,రవి,రషీద్, లాలప్ప, ఏఎంసీ డైరెక్టర్ జర్నప్ప ఉదయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు జెన్నే నాగప్ప మాట్లాడుతూ తాండూర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా నాలుగు గ్యారెంటీలను జనవరి 26 నాడు సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తున్న సందర్భంగా మంగళవారం నుండి 24 తారీకు వరకు ప్రజాపాలన గ్రామసభలను ప్రతి గ్రామంలో నిర్వహించి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు చేపడుతున్నమని పేర్కొన్నారు అధికారులు ఎలాంటి పొరపాట్లు చేయకుండా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా అర్హుల పేర్లు సూచించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కె కే గోపాల్, మహేందర్ రెడ్డి, కిష్టప్ప, ఎంఈఓ వెంకటయ్య గౌడ్ వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# దళితవాడలో సిసి రోడ్డు వేయడం లేదనేది అవాస్తవం

- సొంత ప్రయోజనాల కొరకు మల్లారెడ్డి పై పుకార్లు
- పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలిపిన ఏక్ మామిడి గ్రామస్తులు

నవాబ్పేట్, మేజర్న్యూస్ (జనవరి 21)ః దళితవాడలో సిసి రోడ్డు వేయలేదని ఎక్ మామిడి గ్రామానికి చెందిన మల్లారెడ్డి పై వచ్చిన పుకార్లు వాస్తవం కాదని ఆ గ్రామస్తులు ఆరోపించారు. వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండల పరిధిలోని ఎక్ మామిడి గ్రామంలో మంగళవారం విలేకరుల సమావేశం గ్రామస్తులు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గ్రామ మాజీ సర్పంచ్ దేవయ్య, గ్రామస్తులు మాట్లాడుతూ... గ్రామంలో దళితవాడలో సిసి రోడ్డు వెయ్యలేదని అదే గ్రామానికి చెందిన మల్లారెడ్డి పై వచ్చిన వార్తలు వాస్తవం కాదని వాస్తవాలు తెలుసుకోకుండా కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మల్లారెడ్డి పై పుకార్లు పుట్టించడం జరిగిందని పేర్కొన్నారు. దళిత వాడలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ సంత ప్రయోజనాలకు వాడుకొని ఇలాంటి ఆరోపణలు చేయడం సబ్బు కాదు.ముందు ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు ఆనుకొని దళిత వాడలో సిసి రోడ్డు నూతనంగా వేయడం




జరిగిందని తెలిపారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర సిసి రోడ్డు వేయడానికి వస్తే కొందరు అడ్డుకొని ఆ రోడ్డు వేయనీయలేదని పేర్కొన్నారు. మల్లారెడ్డి దళితుల కోసం ఎస్సీ కమ్యూనిటీ హాలును కూడా కట్టించడం, గ్రామంలో పలు అభివృద్ధి పనుల కోసం నిలబడినటువంటి వ్యక్తి అని తెలిపారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర కొందరు సిసి రోడ్ వెయ్యనీకు పోవడం వల్లనే వెయ్యలేదు తప్పిస్తే ఎటువంటి స్వార్థం లేదని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ కృష్ణ, ఎమ్మార్పీ ఎస్ మండల కార్యదర్శి ఈశ్వర్, ఎం నర్సింలు, లక్ష్మయ్య, డి నరసింహులు, డి లక్ష్మయ్య, ఎన్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సూర్య 2025 క్యాలెండర్ ఘనంగా ఆవిష్కరణ

- సమాజానికి మార్గదర్శక సూర్యోదయం
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్

షామిర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 21)ః సమాజానికి మార్గదర్శక సూర్యోదయం సూర్య నేటి దిన పత్రిక అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ అన్నారు.మంగళవారం, నక్కా ప్రభాకర్ గౌడ్ షామిర్ పేట లోని తన కార్యాలయంలో సూర్య 2025 నూతన క్యాలెండర్ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నక్కా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ: 1. సూర్య పత్రిక సమాజానికి అవసరమైన విషయాలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. 2. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సమస్యలపై సూర్య పత్రిక ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ప్రశంసించారు. 3. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ నిత్యం నూతన మార్గదర్శకాలను అందిస్తున్నది. 4. సత్యనిష్ఠతో




పత్రికారంగంలో కొనసాగుతూ సమాజానికి మార్గనిర్దేశకంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో జిల్లా సూర్య జిల్లా ప్రతినిధి పన్నాల బాల్ రెడ్డి, షామిర్ పేట ఉమ్మడి మండలం రిపోర్టర్ తాటికొండ రవి గౌడ్, దిలీప్ కుమార్ గౌడ్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు, వేయి గొంతులు ఏకం కావాలి

## ఫిబ్రవరి 7న జరిగే మహా ప్రదర్శనను జయప్రదం చేయాలి

కొడంగల్, జనవరి 21 (మేజర్ న్యూస్): ఏబీసీడీ వర్గీకరణ అమలు చేసే విధంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ చేపట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని, ఫిబ్రవరి 7న హైదరాబాద్లో చేపట్టే లక్ష డప్పులు, వేయి గొంతుకలు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్పల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్, సీనియర్ నాయకులు ఎస్.సోమశేఖర్, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్బాబు, మాజీ సర్పంచ్ రమేశ్బాబు, డీవీఎంసీ సభ్యుడు దస్తప్ప, మాజీ జడ్పీటీసీ పకీరప్ప, అంబేద్కర్ వాది దాము, ఉపాధ్యాయుడు మైలారం బసప్ప, డాక్టర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళ వారం స్థానిక రెడ్డి బసిరెడ్డి గార్డెన్లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కొడంగల్ నియోజకవర్గ స్థాయిలో లక్ష డప్పులు, వేయి గొంతులు కార్యక్రమానికి సంసిద్ధత కార్య నిర్వాహణ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. మ్ఛదిగలు, మాదిగ ఉప కులాలు ఐక్యమత్యంతో ఏబీసీడీ వర్గీకరణ సాధించే దిశగా పోరాటం చేయాలన్నా



రు. ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరిగే కార్యక్రమానికి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీఈసీలు, మాజీ జడ్పీటీసీలు, పార్టీలకతీతంగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవి, గాయకుడు మాసాని వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మల్కప్ప, అంజి, విజయ్కుమార్, యం.శ్రీనివాస్, నీటూర్ దస్తప్ప, వెంకటప్ప, రాము, బాబు, జీ.అశోక్, కే.అశోక్, ధర్మపూరి అశోక్, మాజీ ఉప సర్పంచ్ మొగులప్ప, చిన్నయ్య, లక్ష్మప్ప, ఎస్.సాయిలు, జీ.అశోక్, సునీల్, సాయికుమార్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియ

● గొట్టిముక్ల గ్రామ సభలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 21): సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టం చేశారు. మంగళవారం వికారాబాద్ మండలం గొట్టి ముక్కుల గ్రామం రైతు వేదిక నందు నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఎలాంటి అభ్యంతరాలు లేకుండా గ్రామ సభ వీటికి ఆమోదం తెలిపింది. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరిస్తామన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. గ్రామ సభలో మండల తహసీల్దార్ లక్ష్మి నారాయణ, పంచాయతీ సెక్రటరీ మధుకర్ రెడ్డి, స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# దైవకార్యక్రమాలకు తోడ్పాటు, ప్రజాసమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి

● నల్లజెర్వు ఆంజనేయస్వామి ఆలయప్రాంగణంలో సొంత నిధులతో సమకూర్చిన సింగిల్‌ఫేజ్ మోటార్‌ను ప్రారంభించిన ఏఎంసి మాజీ చైర్మన్



బోర్‌మోటార్‌ను ప్రారంభిస్తున్న ఏఎంసి మాజీ చైర్మన్ కిషన్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 21): దైవకార్యక్రమాలకు తోడ్పాటునిస్తూ మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాసమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తానని ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. ప్రజాహితమే లక్ష్యంగా మండలంలో నెలకొన్నప్రధాన సమస్యలను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తున్నట్లు, ఆలయాల అభివృద్ధి, వసతుల కల్పనకు చాలవరకు తమ సొంత నిధులు వెచ్చించి దైవ కార్యక్రమాలకు తోడ్పాటునందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం నల్లజెర్వు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో గ్రామస్థుల కోరికమేరకు తన సొంత నిధులు 18వేల రూపాయలతో కొనుగోలు చేసిన సింగిల్‌ఫేజ్ బోర్‌మోటార్‌ను సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు,హనుమాన్ మాలధారణ భక్తులతో కలిసి ఏఎమ్‌సి మాజీ చైర్మన్ కిషన్‌రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా లక్ష రూపాయల సొంత నిధులు వెచ్చించి ఆంజనేయస్వామి ఆలయ ప్రహరీ నిర్మాణ ం చేయిస్తానని ఆయన హామి ఇచ్చారు. అంతకుముందు స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు,హనుమాన్ మాలధారణ భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఇటీవల సంక్రాంతిని పురస్కరించుకొని గ్రామనాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీల విజేతలకు ద్వితీయ బహుమతి కింద స్థానిక కాంగ్రెస్ నాయకులు రెడ్డి వెంకట్‌రెడ్డి సమకూర్చిన 7016 రూపాయల నగదును మండల కాంగ్రెస్ అధ్యక్షులు అందజేశారు. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో సొంత నిధులు వెచ్చించి బోర్‌మోటార్‌ను సమకూర్చిన బికెఆర్‌ను గ్రామస్థులు, నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాబా, కాంగ్రెస్ నాయకులు బోదాసు వెంకటయ్య, వడ్డేపల్లి నవీన్‌గౌడ్, గ్రామ నాయకులు రెడ్డి తిరుపతిరెడ్డి, జంగయ్య, నరేందర్, ఈశ్వర్, వెంకటయ్య, అచ్చయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# నార్సింగి పరిధిలో మున్సిపల్ చైర్మెన్ ఆగడాలను అడ్డుకోవాలి

● మహిళా శక్తి క్యాంటీన్‌కు అంతా తానై నడుపుతున్న మున్సిపల్ చైర్మెన్ ● మహిళా శక్తి క్యాంటీన్ మహిళలకు న్యాయం చేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి విన్నవించిన పలువురు నాయకులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 21) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం మహిళా శక్తి క్యాంటీన్‌ను ఏర్పాటు చేస్తే స్థానిక మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అంతా తానై నడిపిస్తున్నారని పి.జితేందర్, కో ఆప్షన్ సభ్యులు ఫరూఖ్, మహిళా అధ్యక్షురాలు ప్రియదర్శిని, మహిళా ఉపాధ్యక్షులు జయమ్మ, శేఖర్‌గౌడ్, సుశీల్ కుమార్, మహేష్ ముదిరాజ్‌లు అన్నారు. ఈ మేరకు విషయాన్ని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా మున్సిపల్ చైర్మెన్ స్థానిక డీవో నాగలక్ష్మి, మంచిరేవులకు సంబంధించిన జ్యోతి అనే మహిళతో వీరిద్దరూ కలిసి క్యాంటీ న్‌ను నడుపుతున్నారన్నారు. దీంతో పాటు జ్యోతి అనే మహిళకు నెలకు రూ. 15 వేల చొప్పున జీతం ఇస్తున్నారన్నారు. మున్సిపల్ చైర్మెన్ అంతా తానై వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. మహిళా శక్తి క్యాంటీన్‌కు మున్సిపల్ చైర్మెన్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు. క్యాంటీన్‌కు ఆరు మంది మహిళలు ఉండాలని, వారిని పక్కకు పెట్టి మున్సిపల్ చైర్మెన్ ఇలా చేయడం సరైన చర్య కాదన్నారు. ఈ మేరకు చర్యలు తీసుకొని మహిళాశక్తి క్యాంటీన్‌లో ఆరుగురికి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు.



సమస్యను వివరిస్తున్న దృశ్యం

# కుక్కల దాడిలో 24 గొర్రెపిల్లలు మృతి

● పశువుల ఆసుపత్రికి తీసుకెళ్దాం అన్న అందుబాటులో లేని వైద్యులు ● పశువుల వైద్యులు సాయంత్రం వరకు ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి



మృతి చెందిన గొర్రెలు

నవాబ్ పేట్ మేజర్ న్యూస్(జనవరి 21): కుక్కల దాడిలో 24 గొర్రెపిల్లలు మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా నవాబుపేట్ మండల పరిధిలో చోటుచేసుకుంది. గొర్రెల కాపరి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... మహబూబ్ నగర్ జిల్లాముషణపేట్ మండలం, జనంపేట్ గ్రామానికి చెందిన పల్లి వెంకట రాములు నవాబుపేట్ మండల పరిధిలోని గుబ్బడి పత్తేపురు గ్రామంలో గొర్రెలను మేపటానికి రావటం జరిగిందని తెలిపారు. మంగళవారం మధ్యాహ్నకాల సమయంలో కుక్కలు గొర్రె పిల్లలపై దాడి చేసి 24 గొర్రెలను కొరికి చంపడం జరిగిందని తెలిపారు. ప్రాణప్రయస్థితిలో ఉన్న గొర్రెలను గుబ్బడి పత్తేపూర్ గ్రామంలోనే ఉన్న పశువుల ఆసుపత్రికి తీసుకువెళ్ళుదామంటే పశువుల ఆస్పత్రి మూసి ఉండటంతో ఏమి తోచక నిస్సహాయ స్థితిలో గొర్రెల కాపరి ఉండటం జరిగిందన్నారు. పశువుల వైద్యులు ఒకవేళ ఉంటే కొన్ని గొర్రెలైనా బ్రతికేటివని గ్రామస్తులు ఆరోపించారు. ఈ పశువుల డాక్టర్ గ్రామంలో పశువుల ఆసుపత్రికి ఎప్పుడు వస్తారు ఎప్పుడు వెళతారో అర్థం కావడంలేదని పేర్కొన్నారు. గ్రామంలో పశువుల ఆసుపత్రి ఉన్న ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు పశువుల వైద్యులు అందుబాటులో లేకపోవడంతో గొర్రెల యజమాని తీవ్ర నష్టం ఏర్పడిందని అన్నారు. ప్రాణప్రతితో కొట్టుమిట్టాడుతూ గొర్రె పిల్లలు ప్రాణాలు విడవడం జరిగిందన్నారు. మహబూబ్ నగర్ వాసి బ్రతుకుతెరువు కోసం ఇక్కడికి వస్తే ఇలాంటి సంఘటనలు జరగటం ఆ కుటుంబానికి తీరని లోటు అని తెలిపారు. గొర్రెల కాపరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు, గ్రామస్తులు తెలిపారు. పశువుల ఆసుపత్రిలో వైద్యులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలి

● శంషాబాద్ మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్



శంషాబాద్యం, మేజర్ న్యూస్ (జనవరి 21) : శంషాబాద్ మండలం పెద్దతూ ప్ర తాండలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రామస భలో ఇందిరమ్మ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డుల అబ్య ర్థుల ఎంపీకలో బాగంగా గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమము లో శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మశ్రీనివాస్ మాట్లాడుతు... అర్హుల అయిన ప్రతి పేద వారికి ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వాల్సిందిగా తెలియజే శారు. ప్రభుత్వం ఈ ప్రక్రియను పారదర్శకంగా జరుపవలసిందిగా కొనియా డారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ బిక్యా నాయక్, బీఆర్ఎస్ ప్రార్టీ గ్రామాధ్యక్షుడు రాంజా నాయక్, సీనియర్ నాయకులు వర్త్యా నాయక్, మరియూ గ్రామస్థులు అధికారులు నాయకులు తధికారులు పాల్గొన్నారు.

## ఘట్టుమైసమ్మ జాతర హుండి ఆదాయం రూ.2,23,298

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 21): ఘట్‌కేసర్‌లోని ఘట్టుమైసమ్మ అమ్మవారి జాతర హుండిని లెక్కించారు. ఆదివారం జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన హుండీలను ఆలయంలోని కార్యాలయంలో ఈఓ ఎల్.భాగ్య లక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం హుండి లెక్కించారు. రూ. 2,23,298 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ ఎల్.భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కౌన్సిలర్‌లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కడుపొళ్ల మల్లేష్, నాయకులు మామిళ్ల ముత్యాలు యాదవ్, బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, బొక్క ప్రభాకర్‌రెడ్డి, జంగారెడ్డి, దేవాదాయశాఖ సిబ్బంది ఉన్నారు.

# రాక్షస పాలనను అంతం చేసి ప్రజల మేలు కొరకు ప్రజా పాలనను తీసుకొచ్చాం

● కాంగ్రెస్ అంటే ప్రజలకు భద్రత, భరోసా...
● గ్రామ సభల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 21)ః తెలంగాణ రాష్ట్రంలో రా క్ష స పాలనను అంతం చేసి ప్రజలకు మేలు చేసే ప్రజా పాలనను తీసుకొచ్చామ్ అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు కాంగ్రెస్ అంటే ప్రజలకు భద్రత, భరోసా అని ఆయన అన్నారు. ప్రజా పాలనలో భాగంగా మంగళవారం నాడు మొదటి రోజు తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం లోని గజీపూర్, పెద్దేముల్, గోపాల్ పూర్, గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీనుండి నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది అని అన్నారు. దింతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగనుంది అని అన్నారు సర్కార్ కు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఆరు గ్యారంటీ లను అమలు చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా ఇరవై రెండు వేల కోట్ల మేరకు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. రైతులకు త్వరలో రైతు భరోసా కూడా అందనున్నట్లు చెప్పారు పేద ప్రజలను గుర్తించి రేషన్ కార్డులు కూడా పార్టీలకు అతీతంగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. వ్యవసాయం చేసే ప్రతి రైతుకు, భూమి లేని వారికి రైతు భరోసా అందిస్తాం అని ఎమ్మెల్యే చెప్పారు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తు లను అధికారులు పరిశీలిస్తున్నారు అని, దరఖాస్తు లు చేసుకోలేని వారు కూడా ఈ గ్రామ సభల్లో చేసుకోవచ్చు అని అన్నారు ఇతర పార్టీల వారు చెపుతున్న బుటకపు మాటలు నమ్మవద్దు అని అన్నారు సంక్షేమ పథకాలు నిరంతరప్రక్రియ అని చివరి లబ్ది దారుని వరకు పథకాలు అందిస్తాం అని అన్నారు ఈ గ్రామ సభలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమలల్లో తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఎంపీడీఓ జర్నప్ప, తో పాటు కోట్ పల్లీ మార్కెట్ కమిటీ చెర్మన్ అంజయ్య, నేతలు నారాయణ రెడ్డి, ఇందూర్ ప్రకాష్, గోపాల్, మల్లేశం, సర్దార్ ఖాన్, లొంకా నర్సిములు, డి వై. నర్సి ములు, వివిధ శాఖ ల అధికారులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ స్టేషన్‌లో మురళీకృష్ణ గౌడ్‌ను విచారించిన పోలీసులు

● గత ప్రభుత్వం లో చట్ట వ్యతిరేకంగా ఫోన్ ట్యాపింగ్ చేసిన పోలీసులు ● ఫోన్ ట్యాపింగ్ చేసిన అధికారులు కొందరు విదేశాలకు పారిపోగా, మరికొందరు కటకటాల్లోకి వెళ్లారు ● ఫోన్ ట్యాపింగ్ చేసిన అధికారులపై కేసులు వేస్తా
● కాంగ్రెస్ పార్టీ నేత మురళీకృష్ణ గౌడ్ వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 21)ః వికారాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ ఛైర్మెన్,ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఐన తాండూరుకు చెందిన మురళీకృష్ణ గౌడ్‌ను మంగళవారం నాడు హైద్రాబాద్ నగరంలోని సిటీ కమిషనరేట్ పరిధిలో ఉన్న జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ చేశారు. జూబ్లీహిల్స్ ఏసీపి వెంకటగిరి దాదాపుగా రెండు గంటల పాటు విచారణ చేశారు.గత ఏడాది 2022-2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం పలువురు నేతలు,వ్యాపరవేతలకు సంబంధించి ఫోన్ ట్యాపింగ్ చేసిన విషయం తెలిసిందే. ఈ సంఘటనతో తీవ్ర దుమారం రేగిన విషయం కూడా తెలిసిందే. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేసిన పోలీస్ ఉన్నతాధికారులు ఐన రాధకిషన్ గౌడ్,తదితరులు కేసుల్లో ఇరుకుపోగా మరికొందరు విదేశాలకు పారిపోయిన విషయం తెలిసిందే. ఈ సంఘటనకు సంబంధించి జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి మురళీకృష్ణ గౌడ్ ను పోలీస్ స్టేషన్ కు పిలిపించి విచారణ చేశారు.ఈ విచారణలో భాగంగా తన ఫోన్ ను అప్పట్లో తాండూరు ఎమ్మెల్యేగా ఉన్న పైలెట్ రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకే ట్యాపింగ్ చేసినట్టు పోలీసులకు వాగ్మూలం ఇచ్చారు.అప్పట్లో మురళీకృష్ణ గౌడ్ బీజేపీ పార్టీలో కొనసాగారు.ఆ సమయంలోనే తన ఫోన్ ట్యాపింగ్‌కు గురైనట్టు అప్పట్లో వికారాబాద్ ఎస్పీగా ఉన్న కోటిరెడ్డికి ఫిర్యాదు చేయడం తోపాటు పలు సందర్భాల్లో మీడియా ముందు కూడా మోర పెట్టుకున్నారు. ఎట్టకేలకు మురళీకృష్ణ గౌడ్ ఫోన్ ట్యాప్ అయినట్టు టెలికమిషన్‌కు చెందిన జియో సంస్థ పోలీసులకు పూర్తి వివరాలు అందించడంతో పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసులు సాధారణంగా టెర్రరిస్టులు,నక్సలైట్ల ఫోన్ లు మాత్రమే ట్యాప్ చేయవలసి ఉంటుంది. మిగితా వారి ఫోన్ లు ట్యాప్ చేయడం చెట్ట విరుద్ధం అని పలువురు అంటున్నారు. తన ఫోన్‌ను ట్యాప్ చేసిన ఉన్నతాధికారులపై కేసులు వేస్తానని మురళీకృష్ణ గౌడ్ మంగళవారం సాయంత్రం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన ఫోన్ ను కక్షపురితం ఉద్దేశపూర్వకంగా నే గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ట్యాప్ చేయించారని ఆయన విమర్శించారు. ఇందుకు సంబంధించి న్యాయ పరంగా కేసులు వేస్తానని ఆయన వెల్లడించారు.

# సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా ప్రభుత్వం కృషి

● జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 21)ః మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని రాంపల్లి దాయర గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాల ద్వారా అర్హుల జీవితాల్లో వెలుగు నింపాలని ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.గతంలో దరఖాస్తు చేయని అర్హులూ ఇప్పటికీ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. గ్రామ, వార్డు సభలలో నోటీసు బోర్డులపై ఉంచిన జాబితాలను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**కందాడి సుశీల స్ఫూర్తికి అభినందనలు :**

ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కందాడి సుశీల తన కుటుంబానికి సంబంధించిన 7 ఎకరాల భూమిపై ప్రభుత్వం అందజేసే రైతు భరోసా సాయాన్ని మరియు తెల్ల రేషన్ కార్డులను స్వచ్ఛందంగా వదులుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సమక్షంలో వెల్లడించగా, ఆమె నిర్ణయాన్ని ఆయన అభినందించారు. సుశీల స్ఫూర్తితో ఆర్థికంగా ఉన్నవారు స్వచ్ఛందంగా ప్రభుత్వ పథకాలను వదులుకోవాలని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కీసర తహసీల్దార్ అశోక్ కుమార్, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రాజ్ కుమార్,



ఎంపీఓ నందకిశోర్, పంచాయతీ సెక్రటరీ తిరుపతిరెడ్డి, విఆర్ఓ విజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.ప్రతి అర్హుడి జీవితంలో వెలుగు నింపే ఈ సంక్షేమ పథకాలు, వారి కుటుంబాలకు భరోసా కలిగించే పునాదిగా నిలుస్తాయని, ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తమ హక్కులను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు.

# నేడు తాండూరు మండలంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పర్యటన...



తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 21) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ప్రభుత్వ పథకాలలో భాగంగా ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి బుధవారం తాండూరు మండల పరిధిలోని ఖాజా పూర్, కరన్ కోట్, జినుగుర్తి, ఉదండాపూర్ గుండ్లమదుగు తాండ గ్రామాలలో ప్రజా పాలన గ్రా మసభ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# వార్డు సభలను సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 21)ః అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పతకాలు అందుతాయని ,సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ అన్నారు. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిదిలో ఎన్నపల్లి 32 వ వార్డు నందు ఏర్పాటు చేసిన ప్రజా పాలన వార్డు సభలో అదనపు కలెక్టర్, మున్సిపల్ చెర్మెన్ మంజుల రమేష్ తో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే రైతు భరోసా, ఇందరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అయిన సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న వార్డు సభలలో ప్రదర్శనలో ఉంచిన జాబితాలను ఒకసారి చూసుకొని ఏవైన అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికే కాకుండా, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు కూడా ఇప్పుడు నిర్వహిస్తున్న వార్డు సభలలో దరఖాసు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని అదనపు కలెక్టరు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేసారు. ఈ వార్డు సభలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, వార్డు ప్రజలు, సంబంధిత దికరులు ఉన్నారు.

# ఐదేళ్ళలో అన్ని రంగాలలో మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి

● పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి




శంకుస్థాపనలో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 21) :

ఐదేళ్ళలో మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడం గర్వంగా ఉందని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ గూడ, యంనంపేట్, ఎల్ఐజీ కాలనీ, రాజీవ్ గృహకల్ప కాలనీలో మున్సిపాలిటీ సాధారణ నిధులు దాదాపు 1కోటీ 66లక్షల 93వేలు, ఎంపీ నిధులు 20లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, పూర్తి అయిన పనులు ప్రారంభోత్సవాలు చైర్మన్ చేతుల మీదుగా మంగళవారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌళిక సదుపాయాల కల్పనకు కౌన్సిల్ పెద్ద పీటవేసిందని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కౌన్సిల్ ముందుకు సాగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్ కురుమ, నర్రి ధనలక్ష్మి కాశయ్య కురుమ, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, ఆకిటి శైలజ బాల్‌రెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సామల శ్రీలత బుచ్చిరెడ్డి, అబ్బవతిని సరిత స్వామి, మోటుపల్లి పోచమ్మ శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, దాసరి శంకర్, నాయకులు బద్దం జగన్ మోహన్ రెడ్డి, అబ్బవతిని నర్సింహా, మున్సిపాలిటీ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

### -రూ.లక్ష విరాళం అందించిన ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మెన్





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 21) ః దేవాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పామెన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్‌రెడ్డి అన్నారు. అన్నారు. మండల పరిధిలోని పామెన గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ వీరభద్ర గుడి నిర్మాణానికి ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి రూ.లక్ష విరాళం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలన్నారు. గ్రామాల్లో దేవాలయాలు ఉంటే గ్రామాలు ప్రశాంతంగా ఉంటాయన్నారు. దేవాలయాల నిర్మాణాలకు దాతలు ముందుకు రావాలని సూచించారు. అనంతరం విరాళం అందించిన దాతను శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి ఎర్ర గోపాల్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, నాయకులు కృష్ణ, సుందర్, రఘు, కృష్ణ, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యను మంగళవారం చించల్‌పేట్ గ్రామంలోని ఆయన నివాసంలో ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి, పామెన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, కుమ్మెర మాజీ సర్పంచ్ పాండు, నాయకులు ఉన్నారు.

# తొందరపడితే ప్రాణాలకు ముప్పే

### ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా ఇంటికి చేరండి : ట్రాఫిక్ సిఐ చంద్ర శేఖర్





ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 21) :వాహనాలు తీసుకుని రహదారులపైకి వచ్చినపుడు తొందరపడితే ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పొయే అవకాశం ఉందని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని షాద్‌నగర్ ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం జాతీయ రోడ్డు బధ్రతా మాసోత్సవాల సందర్భంగా పట్టణంలోని రవాణా శాఖ కార్యాలయ ఆవరనలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసు ఆధ్వర్యంలో యువసత్తా యూత్ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్ రక్తదానం, కంటి వైద్య శిభిరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ హాజరై రక్తదాన, కంటి పరీక్షల శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వాహనాల డ్రైవర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ రహదారులపైకి వచ్చే వారిలో 80 శాతం మంది ద్విచక్రవాహనం వాడే ఉంటున్నారని , వారంతా విధిగా నాన్యమైన హెల్మెట్లను దరించాలని సూచించారు. గత ఏడాది కాలంలో సైబరాబాద్ పరిధిలో 800 మంది హెల్మెట్ లేని కారణంగా ప్రమాదాలకు గురై మరణించడం బాదాకరమైన విషయమన్నారు. అదేవిదంగా పరిమితికి మించిన వేగం, సీటు బెల్టు, ఇన్సురెన్స్ ఉపయొగాల గురించి క్లుప్తంగా వివరించారు. ముఖ్యంగా డ్రైవర్లు కంటి పరీక్షలు క్రమం తప్పకుండా చేసుకోవాలని సూచించారు. నిత్యం బిపి, షుగర్ పరీక్షలను చేయించుకుంటూ ఆరోగ్యంతో పాటు కంటి జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. అనంతరం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వాసు మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా వాహనాలకు సంబందించిన పూర్తి కాగితాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఫిట్‌నెస్, ఇన్సురెన్స్ విషయంలో వాహనదారులు తప్పులు చేస్తే దాని ప్రభావం వారి వారి కుటుంబాలపై పడే అవకాశం ఉందాన్నారు. భారీ వాహనదారులు రహదారిపై నిబందనలు పాటించి, సరైన నిద్ర పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస నాయకులు సీతారాం, తుపాకుల శేఖర్, శ్రీహరి గౌడ్, మోటార్ డ్రైవింగ్ స్కూల్ యజమని విజేందర్ రెడ్డి, ఏఎంవిఐ మహ్మద్ పర్వాన్‌హనీఫ్, సిబ్బంది వినయ్ కుమార్, సంతోష రెడ్డి, రాజేష్, భూపాల్, అశోక్, శ్రీకాంత్, లక్ష్మణ్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామిడి రామిరెడ్డి (ఆర్ ఆర్ ఆర్) జన్మదినోత్సవ వేడుకలు

### ★పలు కార్పొరేషన్ల ప్రజా ప్రతినిధులతో పాటు వివిధ కాలనీ వాళ్లు రాంరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 21):పిలిస్తే పలుకుతా అనే భావంతో ఎవరు ఏ సమస్యను ఎదుర్కొంటున్న కార్పొరేషన్ లో నేనున్నానంటూ పిలిస్తే పలికే అన్న రామిడి రామిరెడ్డి (ఆర్ ఆర్ ఆర్) జన్మదినోత్సవం ఘనంగా జరిగింది. ఆపదలో ఉన్న వారిని ఆదుకునే అన్నగా ఆపన్న హస్తం అందించే రామిడి రామిరెడ్డి జన్మదినోత్సవం జరుపుకోవడం అభినందనీయమని ఆయన ఇటువంటి జన్మ దినోత్సవాలు మరిన్ని జరుపుకోవాలని కార్యక్రమానికి హాజరైన వారంతా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ.. మీ ఆదరణ అభిమానం ఇలాగే ఉండాలని భవిష్యత్తులో మీకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించేందుకు నా శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మాజీ సర్పంచ్ బడంగ్పేట్ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి జన్మదిన సందర్భంగా మీర్పేట్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు ఆర్కల కామేష్ రెడ్డి ఆయన నివాసంలో కలిసినా ప్రజా ప్రతినిధులు వివిధ కాలనీవాసులు పూల బొగ్గే ఇచ్చి గజమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఆశీర్వాదాలతో భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి, నాయకులు సిద్దాల బీరప్ప, భీమిడి జంగారెడ్డి, గౌర శ్రీనివాస్ కురుమ, ముత్యాల కృష్ణ,పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వివిధ కాలనీవాసులు, పాశుద్ధ్య కార్మికులు, అల్మాస్గూడ గ్రామస్తులు అభిమానులు యువకులు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# అండర్-16లో సత్తా చాటిన జోగు సాయి అక్షిత్,జోగు సాయి చరిత్

### -ఘన స్వాగతం పలికిన కుటుంబ సభ్యులు




చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 21) ః దుబాయిలో జరిగిన అండర్-16 క్రికెట్ టోర్నమెంట్ పోటీలో బండ్లగూడ జాగీర్ టైం ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు షాబాద్ మండలం నాగర్‌గూడకు చెందిన జోగు సాయి అక్షిత్(9వ తరగతి), జోగు సాయి చరిత్(8వ తరగతి) విద్యార్థులు అండర్-16 క్రికెట్ టోర్నమెంట్‌లో సత్తా చాటారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ జట్లపై ఉత్తమ ప్రతిభ కనబర్చి గెలిపించారు. అండర్-16లో సత్తా చాటిన విద్యార్థులకు మంగళవారం రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో తాళ్లపల్లి మాజీ ఎంపీటీసీ, తాత జోగు వెంకటయ్య, తండ్రి డాక్టర్ జోగు ఆశోక్ ఘనస్వాగతం పలికి అభినందించారు. తమ పిల్లలు క్రీడల్లో రాణించేందుకు మరింత ప్రోత్సాహం అందిస్తామన్నారు. క్రికెట్‌లో సత్తా చాటి దేశానికి మంచిపేరు తీసుకురావాలన్నదే తమ పిల్లల కల అని డాక్టర్ జోగు ఆశోక్ తెలిపారు.

## కడ్తాల్ మండలంలో ప్రారంభమైన ప్రజాపాలన గ్రామసభలు




కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 21): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలుచేయనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డుల వంటి సంక్షేమ పథకాల మంజూరులో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం చేపట్టిన ప్రజాపాలన గ్రామసభలు మంగళవారం కడ్తాల్ మండలంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బాలాజీనగర్‌తాండ, నార్లకుంటతాండ, అన్మాస్‌పల్లి, కొండ్రిగానిబోడ్‌తాండ, చల్లంపల్లి, గోవిం దాయపల్లి, గడ్డమీదితాండలలో ప్రత్యేక అధికారులు, పంచాయ తికా ర్యదర్శుల సమక్షంలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. గోవిం దాయపల్లి తాండలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలకు డిటిడిఓ రామే శ్వరి, ఎంపిడిఓ సుజాత , వివిధ శాఖల ఆధికారులు, స్థానిక నాయకులు పాల్గొ న్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు సంక్షేమ పథకాల అమలకు శ్రీకారం చుట్టింది

### గడ్డీన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 21): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు సంక్షేమ పథకాల మలుకు శ్రీకారం చుట్టిందని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బడంగ్పేట్ మున్సిపల్ కోఆర్డినేటర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు కు ప్రాధాన్యత ఇస్తూ ఈనెల 21 నుండి గ్రామసభల ద్వారా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందిని తెలిపారు.అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సమన్వయం చేసుకుంటూ గ్రామ సభలను విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ లీడర్లు కార్యకర్తలు అందరూ కూడా గ్రామసభలను దగ్గర ఉండి నడిపించాలని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు కూడా అపోహలకు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ చేసే అసత్యాలను నమ్మవద్దని లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా సంబంధిత అధికారుల ద్వారా గ్రామసభల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఎవ్వరూ అధైర్యపడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అనే విషయాన్ని ప్రజలు మర్చిపోవద్దని బోయపల్లి గోవర్ధన్ రెడ్డి తెలియజేశారు.

# గ్రామాలలో రసాభాసగా... గ్రామసభలు ఏర్పాటు

● అవగాహన కల్పించని అధికారులు



కొత్తపల్లిలో రసాభాసగా గ్రామసభ

చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 21): చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్, కొత్తపల్లి,బొర్రహేమ్య నాయక్ తండాతో పాటు పలు గ్రామ పంచాయతీలలో మంగళవారం రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించడానికి గ్రామసభలు గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ చౌడాపూర్ మండల యువ నాయకుడు మఠం రాజశేఖర్ మాట్లాడుతూ... ప్రభుత్వం అధికారులను గ్రామసభల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చెప్పిన క్షేత్రస్థాయిలో ప్రజల భాగస్వామ్యం లేక గ్రామాలు అభివృద్ధి చెందడంలేదనే విమర్శలు వస్తున్నాయని అనడమే కాక బొర్ర హేమ్య నాయక్ తండా, మందిపల్ గ్రామాలలో ప్రజలు లేక బోసిపోతున్న గ్రామసభలు అంటూ విచారం వ్యక్తం చేస్తూ నామమంత్రంగా అధికారులు గ్రామసభలు నిర్వహిస్తున్నారని ప్రజల పక్షాన ఆవేదన వ్యక్తం చేశారు.అవగాహన కల్పించాల్సిన అధికారులు పట్టించుకో కపోవడంతోనే నామమాత్రంగా గ్రామసభలు ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారని మఠం రాజశేఖర్ అన్నారు. గ్రామపంచాయితీల అభివృద్ధిలో గ్రామసభల నిర్వహణ ఎంతో కీలకం అయినా ఆయాశాఖల అధికారులతోపాటు పంచాయతీ పాలకవర్గం సభ్యులు, ప్రజలు గ్రామసభల్లో పాల్గొని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం చర్చిస్తారు కానీ ఎలాంటి సమాచారం లేకుండా గ్రామసభలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలు అమలు తీరు, లబ్ధిదారుల వివరాల నమోదు గ్రామసభల ద్వారా నిర్వహించి దారిద్రరేఖకు దిగువకు ఉన్న అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. ప్రభుత్వాలు చేపట్టే కొత్త పథకాలు,పనులపై ప్రజల అభిప్రాయాలు ఈ సభల ద్వారానే తెలుస్తాయి. ఇంత ప్రాధాన్యం ఉన్న గ్రామసభలు గ్రామలలో నామమాత్రంగానే సాగడం ఏంటని మఠం రాజశేఖర్,వివిధ గ్రామాల ప్రజలు ప్రశ్నించారు.



కనిపించని ప్రజల భాగస్వామ్యం

# రూ.1 కోటి 25 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన



బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, జనవరి 21 (మేజర్ న్యూస్): బొంరాస్‌పేట్ మండలంలోని వడిచర్ల నుంచి ఊరెన్కి తండాకు బీటీ రోడ్డు మంజూరైంది. రూ.1 కోటి 25 లక్షలతో బీటీ రోడ్డు పనులకు మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ తదితరులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలు, గ్రామాల రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూర్ చేస్తుందన్నారు. బీటీ రోడ్ల నిర్మాణంతో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాంచంద్రారెడ్డి, అంజిల్‌రెడ్డి, మల్లికార్జున్, దేశ్యానాయక్, నర్సిములునాయుడు, మల్లేశ్, భీమయ్యగౌడ్, డాక్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య కార్యక్రమాల అమలును పర్యవేక్షించిన సీనియర్ ప్రాంతీయ సంచాలకులు డా. అనురాధ



వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (జనవరి 21): నేటి నుండి జిల్లాలో మూడు రోజులపాటు తేదీ 21 నుండి 23 వరకు భారత ప్రభుత్వ కుటుంబ సంక్షేమ శాఖ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విభాగం సీనియర్ ప్రాంతీయ సంచాలకులు( సీనియర్ రీజినల్ డైరెక్టర్ ) డాక్టర్ అనురాధ మెడోస్ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలును పర్యవేక్షించడానికి మూడు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నారు. అందులో భాగంగా నేడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ప్రోగ్రాం అధికారులతో జిల్లాలో అమలు అవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన జాతీయ కీటక జనత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం, మాతా శిశు సంరక్షణ సేవలు, కుటుంబ నియంత్రణ, జాతీయ కుష్టు నివారణ కార్యక్రమం అమలు, అందుకు సంబంధించిన నిధుల విడుదల మరియు ఖర్చులు వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు వాటి ఫలితాలు గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ. డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ జీవరాజ్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పవిత్ర, డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు. అనంతరం గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిని సందర్శించి అక్కడ అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును సమీక్షించారు. ఇంకా రెండు రోజులపాటు జిల్లాలో పర్యటించి ప్రభుత్వ వైద్య కళాశాల, జిల్లా ఆసుపత్రి, ప్రాంతీయ ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు సబ్ సెంటర్ లలో కొన్నింటిని తనిఖీ చేయవచ్చు.

# శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



కొడంగల్, జనవరి 21 (మేజర్‌న్యూస్): శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ డివిజన్ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. కొడంగల్ మండలంలోని రావుల్‌పల్లి గ్రామానికి చెందిన నర్సప్ప ఇటీవలే గుండె పోటుతో మృతి చెందాడు. ఆయన శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ పరిగి బ్రాంచీలో రూ.37,000తో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడం జరిగిందని తెలిపా రు. నామిని భార్య అనసూజకు రూ.6,78,300 బీమా చెక్కును మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం శ్రీనివాస్, ఏరియా మేనేజర్ సురేశ్, ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, ఆంజనేయులు, కిషన్, ఆదిత్య, రాధిక, ఏజెంట్లు విజయలక్ష్మి, దస్తప్ప, అశోక్, రేణుక, నర్సిములు, సావిత్రి, మంజుల, అనిత తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజు 589 అర్జీలు

● ఎంపిడిఓ అనురాధ

నవాబ్ మేజర్ న్యూస్ (జనవరి 21):
నవబుపేట్ మండల పరిధిలో మొదటిరోజు గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించామని ఎంపీడీఓ అనురాధ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని మొదటిరోజు ఏడు గ్రామపంచాయతీల పరిధిలో గ్రామ సభలను నిర్వహించడం జరిగిందన్నారు. మంగళవారం ఏడు గ్రామపంచాయతీ పరిధిలో మొత్తం 589 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా అర్కతల గ్రామపంచాయతీ పరిధిలో రైతు భరోసా కింద 25, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 10, రేషన్ కార్డుకు సంబంధించి 70, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి 59, కేశవ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో రైతు భరోసా కింద 12, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 6, రేషన్ కార్డుకు సంబంధించి 50, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి 16, లింగంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రైతు భరోసాకు సంబంధించి 8, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంబంధించి 9, రేషన్ కార్డుకు సంబంధించి 60, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి 12, మాదారం గ్రామపంచాయతీ పరిధిలో, రేషన్ కార్డు సంబంధించి 10, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి 2, మందన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో రేషన్ కార్డుకు సంబంధించి 28, నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి 6, రేషన్ కార్డుకు సంబంధించి 25, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి 5, ఫుల్ మామిడి గ్రామపంచాయతీ పరిధిలో రైతు భరోసా సంబంధించి16, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు సంబంధించి 15, రేషన్ కార్డుకు సంబంధించి 135, పది దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. మొత్తం రేషన్ కార్డుకు సంబంధించి 378 దరఖాస్తులు రాగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి 104 దరఖాస్తులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు సంబంధించి 46, రైతు భరోసా కు సంబంధించి 61 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు.

# వివిధ పథకాల మంజూరుకు వార్డు సభల్లో దరఖాస్తులు చేసుకోండి

● చెర్మన్, కమిషనర్ వెల్లడి



వార్డు సభలో మాట్లాడుతున్న కమిషనర్

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 21): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుకు శ్రీకారం చుట్టిన వివిధ పథకాల మంజూరు కోసం ప్రజా పాలనలో భాగంగా వార్డు సభల్లో దరఖాస్థులు చేసుకోవాలి అని తాండూరు మున్సిపల్ చెర్మన్ స్వప్న, కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డిలు పేర్కొన్నారు వార్డు సభల్లో భాగంగా మొదటి రోజైన మంగళవారం నాడు మున్సిపాలిటీలో ని ఒక్కటి నుండి 8వ వార్డు వరకు అలాగే 24,25,వార్డులల్లో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ... అరువులైన పేదలకు ఈ నెల 26వ తేదీ నుండి పథకాలు అందుతయని మిగిలిన పేదలు కూడా రేషన్ కార్డులు, ఇందురమ్మ ఇళ్ళ కోసం దరఖాస్థులు చేసుకోవాలి అని అన్నారు. పేద ప్రజలకు మేలు చేయడం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, మేనేజర్ నరేందర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ లు రమేష్, అశోక్ కుమార్, తో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్స్ బాలప్ప, మధు బాల, భీమ్ సింగ్, ప్రభాకర్ గౌడ్, శ్రీలత, రవి, మమత, వెంకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు .

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 21): కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామానికి చెందిన కొండ అనంతయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మండల కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతునికి పిఎసిఎస్ లో సభ్యత్వం ఉండడంతో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగలయ్య బాధిత కుటుంబానికి రూ.9వేలు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా బ్లాక్ బి అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తూ రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లయ్య, భరత్ రెడ్డి, స్థానిక నాయకులు కొండా కిష్టయ్య, లాలయ్య, అమృతయ్య, బాలకృష్ణ, వెంకట్ తదితరులు ఉన్నారు.

# రైతు భరోసా అమలుపై ఏఓ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 21): రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలుచేయనున్న రైతుభరోసా పథకంపై మంగళవారం ఆమనగల్లు మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సాగులో ఉన్న భూములు, సాగుకు అనుకూలమైన భూములకే ప్రభుత్వం రైతుభరోసా పథకాన్ని అమలుచేస్తుందని, రైతులు అపోహలను నమ్మవద్దని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మండలపరిధిలోని కోనాపూర్, ఆకుతోటపల్లి, చింతలపల్లి, కొత్తకుంటతాండ, చెన్నంపల్లి గ్రామాలతో పాటు ఆమనగల్లు మున్సిపాలిటిలో ఎంపిడిఓ కుసుమమాధూరి పర్యవేక్షణలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఏఓ శ్రీనివాస్‌గౌడ్ రైతుభరోసా అమలుపై మాట్లాడుతూ అవగాహన కల్పించారు. అదే విధంగా ఆకుతోటపల్లి ప్రజాపాలన గ్రామసభలో ఎంపిడిఓ కుసుమమాధూరి మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 26 నుండి రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్‌కార్డుల మంజూరుకు శ్రీకారం చుడుతున్నందున అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇఓలు భూదేవి, నిఖిత, ప్రభావతి, నిఖిత, మీనాక్షి, ఆయా గ్రామాల ప్రజలు, రైతులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి**





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 21) : ప్రభుత్వ పథకాలను ప్రజలందరు సద్వినియోగపరుచుకోవాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి అన్నారు.మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్,రాగన్నగూడ, మునగనూరు లో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ల వార్డు సభ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి మాట్లాడుతూ అన్ని వార్డులలోని ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, రేషన్ కార్డులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, జాబితాలో లేనివారు ఎవరైనా ఉంటే కొత్త దరఖాస్తులను అన్ని వార్డు సభలో సంబంధిత అధికారులకు సమర్పించాలని కోరారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ఈ పథకాలు సద్వినియోగం చేసుకోవడం చక్కని ఆవకాశమని, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవడం ద్వారా సామాజికంగా ఆర్థిక ప్రగతిని సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ కె.అమరెందర్ రెడ్డి,కార్యాలయ అధికారులు, కౌన్సిలర్ నక్క శివలింగం గౌడ్, వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి, ఏ.ఇ చంద్రశేఖర్ రెడ్డి,ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బూత్‌కమిటి అధ్యక్షులను సత్కరించిన కర్నాటి విక్రమ్‌రెడ్డి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 21): బిజెపి ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షులు కర్నాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి బూత్‌కమిటిల అధ్యక్షులకు సత్కార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చెక్కల లక్ష్మణ్, కల్వకుర్తి నియోజకవర్గ కో కన్వీనర్ గోరటి నర్సింహ్మలు హాజరయ్యారు. ఈసందర్భంగా బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కర్నాటి విక్రమ్‌రెడ్డితో కలిసి వారు మాట్లాడుతూ రానున్న ఆమనగల్లు మున్సిపాలిటీ ఎనినకల్లో మరోసారి భారతీయ జనతా పార్టీ జెండా ఎగరేయాలని, ముఖ్యంగా తమ తమ బూతులలో బిజెపి అభ్యర్తులు భారీ మెజార్టీతో గెలవాలని సూచించారు. బూత్‌స్థాయి నుండే పార్టీ బలోపేతం అయితేనే మున్సిపాలిటీలో మరోసారి బిజెపి హస్తగతం అవుతుందనిఆమనగల్లు మున్సిపాలిటీ నూతన భూత్ అధ్యక్షులను ఘనంగా సన్మానించిన ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షులు కర్నాటి విక్రమ్ రెడ్డి ఆమనగల్లు మున్సిపాలిటీ నూతన అధ్యక్షులుగా నియమితులైన నాయకులకు దిశా నిర్దేశం చేసిన కల్వకుర్తి నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ గోరటి నరసింహ,నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ చెక్కల లక్ష్మణ్ మాట్లాడుతూ రానన్న ఆమనగల్లు మున్సిపాలిటీ ఎలక్షన్ లో మరోసారి భారతీయ జనతా పార్టీ జెండా ఎగరాలని ముఖ్యంగా తమ తమ బూతులలో బిజెపి పార్టీ భారీ మెజార్టీ గెలవాలని మరోసారి ఆమనగల్ మున్సిపాలిటీ మరోసారి కైవసం చేసుకోవాలని సమన్వయంతో పనిచేయాలని సూచించడం జరిగింది పార్టీ బలోపేతంకై బూతు స్థాయిలో బలోపేతం అయితేనే మున్సిపాలిటీ మరోసారి కైవసం చేసుకోవడం జరుగుతుంది ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయలి మరోసారి విజయ తీరానికి చేర్చవలసిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త నాయకుల పైన ఆధారపడి ఉంటుంది కనుక పార్టీ బలోపేతంకై ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని ఈ సన్మాన కార్యక్రమంలో ప్రతి ఒక్క నాయకులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా బీజేవైఎం కో కన్వీనర్ రవిరాథోడ్, విష్ణు, ప్రవీణ్ రెడ్డి, సాయిబాబ, అశోక్, తల్లోజు శ్రీను, పవన్ కాళ్యాణ్, శ్రీనివాస్, గోరటి నరసింహ, కృష్ణ, గుజ్జరి శ్రీను, పాలాది శ్రీను, సంపంగి శ్రీనివాస్, కేశవులు, పాపయ్య, బాలు, జగన్,శ్రీకాంత్ బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తథిరులు పాల్గొనడం జరిగిం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా కర్నాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో బూత్‌కమ ఇటిల అధ్యక్షులు, బిజెపి నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా బిజెవైఎం కో-కన్వీనర్ రవిరాథోడ్, బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు విష్ణు, ప్రవీణ్‌రెడ్డి, సాయిబాబ, అశోక్, తల్లోజు శ్రీను, పవన్ కాళ్యాణ్, శ్రీనివాస్, గోరటి నర్సింహ్మ, కృష్ణ, గుజ్జరి శ్రీను, పాలాది శ్రీను, సంపంగి శ్రీనివాస్, కేశవులు, పాపయ్య, బాలు, జగన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన ఎంబీఏ సెమిస్టర్ పరీక్షల ఫీజులను వెంటనే తగ్గించాలి

**- అఖిలభారత యువజన సమాక్య జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శివకుమార్ గౌడ్**



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 21) :ఓయూ పరిధిలోని ఎంబీఏ కోర్సులకు ఐదు వేల రూపాయల సెమిస్టర్ ఫీజును వసూల్ చేయడం పేద తరగతి విద్యార్థులకు భారంగా మారిందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పి శివకుమార్ అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయకుండా ప్రతి సంవత్సరం విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ లు ఇవ్వకుండా సెమిస్టర్ ఫీజులు పెంచడం ఎంతో విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎంబీఏ వృత్తి విద్య కోర్సు చేయడం భారంగా మారిందని, పేదల పాలిట అందని ద్రాక్షగా ఎంబీఏ కోర్సు ఉందని అన్నారు. ఇప్పటికైనా ఓయూ అధికారులు,రాష్ట్ర ప్రభుత్వం ఎంబీఏ విద్యార్థుల గోస అర్థం చేసుకుని పెంచిన ఎంబీఏ పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.

# గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : రాచర్ల వెంకటేశ్వర్లు




యాచారం, మేజర్ న్యూస్ (జనవరి 21 ): కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టుగానే హామీల అమలును నూటికి నూరు శాతం అమలుపరుస్తుందని, 6 గ్యారంటీలతో పాటు, ప్రజలకు అవసరమైన అన్ని అవసరాలు తీర్చడంలో కాంగ్రెస్ ఎప్పుడు ముందుంటుందని యాచారం మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా మంగళవారం నంది వనపర్తి,మల్కిజ్ గూడ, అయ్యవారిగూడ, నిజ్జిక్ సింగారం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఈసారి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నిస్వార్థంతో నిరుపేదలకు న్యాయం జరగాలని ఉద్దేశంతో ప్రతి గ్రామంలో ప్రజా పాలన గ్రామసభలను ప్రభుత్వం నిర్వహిస్తుందని, గ్రామ సభలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు తెలిపిన సూచనలు పాటిస్తూ, అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ప్రతి ఒక్క సమస్య తమ శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి దృష్టిలో ఉన్నాయని, న్యాయం జరిగే విధంగా వారు కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాల అమలులో నిరు పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని నిరూపిస్తున్నారని, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అయ్యప్ప, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మూడేళ్ల వెంకట్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానం రద్దు చేయాలి

**టి పి యు ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు గణపురం సురధీర్**




మొయినాబాద్ మేజర్ న్యూస్.. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని యుపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని జిల్లా టిపియూఎస్ గౌరవ అధ్యక్షులు గణపురం సురదీర్ అన్నారు మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో
%ఖూ% టిపియూఎస్ ఆద్వర్యం లో నూతన సంవత్సర క్యాలెండర్ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అజీజ్ నగర్ లో ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి, జిల్లా గౌరవధ్యక్షుడు గణపురం సురధీర్ లు ఆవిష్కరించారు. మొయినాబాద్ మండలం లోని బాకారం, అమ్దాపూర్, తొల్కట్ట, పెద్ద మంగళారం, రెడ్డిపల్లి పాఠశాలలలో కాళమాణిని వితరణ చేశారు. జిల్లా అధ్యక్షులు గణపురం సురధీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఎన్నికల హామీ గా ఇచ్చినటువంటి %జ్రూా% విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేసారు. %మీాజ% ఎన్నికలలో %ూ+ు% ఉపాధ్యాయులకు ఓటు హక్కు అవకాశం కల్పించాలని కోరడం జరిగింది. అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్ అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. %ఖ+దీఎ% ఉపాధ్యాయులకు పే స్కేల్ అమలు చేయాలని కోరారు, పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేసారు, పెండింగ్ లో ఉన్న ఐదు %ణూా% లను సత్వరమే విడుదల చేయాలని కోరారు. %ూ=జ% నివేదిక తెప్పించి ఉద్యోగ ఉపాధ్యాయులకు %ూ=జ% అమలు చెయ్యాలనికోరారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు %వీ% తుకారాం, మండల ప్రధాన కార్యదర్శి వినోద్ యాదవ్, మండల గౌరవ అద్యక్షుడు మహిపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, జోసెఫ్ రెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి

● సమిష్టిగా రోడ్డు ప్రమాదాల నివారిద్దాం..

● జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 21)ః ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించాలని జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా వికారాబాద్ పోలీసుల ఆధ్వర్యం లో కొండా బాల కృష్ణ రెడ్డి పంక్షన్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత... అన్ని శాఖల సమన్వయంతో వికారాబాద్ జిల్లాలో ట్రాఫిక్ సమస్యను,పార్కింగ్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో పోలీసు వారు చేపట్టే కార్యక్రమాలకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని కోరారు. అదే విధంగా జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమ,నిబంధనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాల (బ్లాక్ స్పాట్స్ )ను గుర్తించి అక్కడ సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వ్యాపారస్తులు,ఆటో డ్రైవర్లు మరియు పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పోలీస్ వారి సూచనలను పాటించాలని అన్నారు.అన్ని శాఖల వారు సమిష్టిగా ట్రాఫిక్ నియంత్రణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.అనంతరం జాతీయ రోడ్డు భద్రత ఉత్సవాల సంబంధించిన ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఆఖీ పి. వెంకట్ రెడ్డి గారు, వికారాబాద్ ఆఖిఖ శ్రీనివాస్ రెడ్డి గారు, ఓగఎ జోసెఫ్ గారు, వికారాబాద్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్ గారు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన సమాజ సేవకులు భాస్కర్ గౌడ్



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 21)ః దోమ మండల పరిధిలోని ఐయినాపురం గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న బేగరి యాదయ్య మృదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియలు నిమిత్తము ఆర్థిక సహాయం అందించిన సమాజ సేవకులు భాస్కర్ గౌడ్ ఈ కార్యక్రమంలో అంజిలయ్య ,భీమయ్య, సాయిలు,బేగర వెంకటయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 21)ః దోమ మండల పరిధిలో ని దోర్నాల్ పల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 51 వేల రూపాయలు సిహెచ్ యాదమ్మ కు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, దామోదర్ రెడ్డి,నాగేందర్ రెడ్డి, మొగులయ్య, వెంకట్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,నర్సింహులు, పి. యాదయ్య ,నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు.

# కీసర విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం

: మూగ జీవాల ప్రాణాలతో చెలగాటం





కీసర,మేజర్ న్యూస్ (జనవరి, 21): కీసర మండలంలోని సర్వే నంబర్ 335లో వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం మరొక మూగ జీవం ప్రాణం కోల్పోయే పరిస్థితిని సృష్టిం చింది. 17వ తేదీన జీవాలు మేతకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో, ఇనుప స్తంభానికి తగిలిన విద్యుత్ వైరుల కారణంగా గొర్రెల కాపరి మచ్చని దశరథ యాదవ్ పెంచుతున్న గొర్రె మృతిచెందింది. 18వ తేదీన ఇనుప స్తంభం వద్ద భూమి సేద్యం చేస్తున్న రైతు కందాడి రాంరెడ్డి, ఇతర రైతులు కలిసి సంబంధి త అధికారులకు పిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం రైతుల ఆగ్రహానికి కారణమైంది. "ప్రాణం గొర్రెదైనా లేదా మనిషిదైనా విలువ ఉండాలి కదా!" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రైతుల డిమాండ్లు:**

1. ఇనుప స్తంభం స్థానంలో సిమెంట్ స్తంభం ఏర్పాటు.
2. వైరుల సమస్యకు తక్షణ పరిష్కారం.
3. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు.

**విద్యుత్తు అధికారి వివరణ:** విద్యుత్తు అధికారి మురళీ కృష్ణ ఈ ఘటనపై స్పందిస్తూ, "సమస్యను పరిశీలిం చాము, తగిన చర్యలు వెంటనే చేపడతాం," అని హామీ ఇచ్చారు. స్తంభం వద్ద తాత్కాలికంగా కంచె వేయించామని, నేటిలోగా సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. రైతులు ఈ అంశంపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, మూలకారణాలను తొలగించి భవిష్యత్తులో ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# చించల్‌పేట్‌లో ఘనంగా ఊరడమ్మ జాతర

● ఉత్సాహంగా పాల్గొన్న ఎమ్మెల్యే కాలె యాదయ్య



నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (జనవరి 21)ః నవాబుపేట మండల పరిధిలోని చించల్ పేట గ్రామంలో వైభవంగా ఊరడమ్మ జాతర మహోత్సవం గ్రామస్తులందరూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అన్నారు. అదేవిధంగా అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల అందరి పైన ఉండాలని ఎమ్మెల్యే యాదయ్య కోరుకున్నారు. పెద్ద ఎత్తున గ్రామస్తులు పోతరాజుల విన్యాసాలతో డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యాల సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు భక్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు కష్టపడి చదవాలి

: గాయకుడు కెఎస్.చంద్రబోస్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 21): విద్యార్థులు కష్టపడి చదివితేనే ఆసక్తి ఉన్న రంగంలో స్థిరపడే ందుకు అవకాశం ఉంటుందని ప్రముఖ గీత రచయిత, గాయకుడు కెఎస్.చంద్రబోస్ అన్నారు. చౌదరిగూడలోని విజయపురి కాలనీలో గల విజయరత్న సిబిఎస్ఇ స్కూల్ వార్షికోత్సం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్వీయ క్రమ శిక్షణ, కష్టపడే తత్వాన్ని అలవర్చుకుంటే జీవితంలో ఉన్నతంగా రాణించవచ్చని అన్నారు. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాలలోని అకడమిక్ టాపర్లను చంద్రబోస్ పతకాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కె.విజయసేనారెడ్డి, ఎం.నరేంద్రనాథ్, ఎం.నర్సింహారావు, కె.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అరుహ్లైన వారికి సంక్షేమ పథకాలు



గ్రామ సభలో మాట్లాడుతున్న తహసీల్దార్ కిషన్ నాయక్

బొంరాస్‌పేట్, జనవరి 21 (మేజర్‌న్యూస్): ప్రభుత్వం అర్హులైన వారికి సంక్షేమ పథకాలు మంజూర్ చేస్తుందని దుద్యాల తహసీల్దార్ కిషన్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని అల్లికాన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 26న ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన లబ్ధిదారులకు మంజూర్ చేసేందుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మెరుగు వెంకటయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ ప్రభుత్వంలో అందరికి న్యాయం


● అర్హులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం ● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి

**బొంరాస్‌పేట్, జనవరి 21 (మేజర్ న్యూస్):** ప్రజా సంక్షేమ ప్రభుత్వంలో అందరి కి న్యాయం జరుగుతుందని, అర్హులైన వారందరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించడం జరుగుంతదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం బొంరాస్‌పేట్ మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 26న ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారం



టీల్లో భాగంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. లబ్ధిదారులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రత్యేకాధికారి, ఇరిగేషన్ డీఈ కిరణ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఆమనగల్లు తహసీల్దార్ సి.హెచ్.లలిత




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జనవరి 21): అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమనగల్లు తహసీల్ధార్ సి.హెచ్. లలిత అన్నారు. ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామంలో మంగళవారం ప్రత్యేక అధికారి, తహసీల్ధార్ సి.హెచ్ లలిత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామసభ విజయవంతమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలుచేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి ఉదయం 10 గంటలకు ప్రజల నుండి ఆయా దరకాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామసభలో కాంగ్రెస్ నాయకులు కొప్పు శ్రీశైలం, పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకే పరజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అధికారులు అర్హులందరికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు కొప్పు సాయిలు, వివిధ పార్టీల నాయకులు కొప్పు సుదర్శన్, కొప్పు యాదయ్య, రాంరెడ్డి, కుమార్, ప్రతాప్‌రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ‘హాసం’ రాజా ‘ఆపాత మధురం -2’ పుస్తకావిష్కరణ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రముఖ పాత్రికేయులు, మ్యూజికాలజిస్ట్, ‘హాసం‘ సంపాదకులు దివంగత రాజా రాసిన ‘ఆపాతమధురం -2’ పుస్తకాన్ని ఆయన కుమార్తెలు శ్రేష్ఠ, కీర్తన ప్రచురించారు. ఈ పుస్తకావిష్కరణ సభ జనవరి 21, మంగళవారం సికింద్రాబాద్‌లోని కిమ్స్ - సన్ షైన్ హాస్పిటల్‌లోని భవనం శ్రీనివాసరెడ్డి ఆడిటోరియంలో రస హృదయుల సమక్షంలో జరిగింది.

‘ఆపాత మధురం -2’ పుస్తకాన్ని డాక్టర్ గురవారెడ్డి ఆవిష్కరించి తొలి ప్రతిని ప్రముఖ సంగీతాభిమాని, విశ్లేషకులు జె. మధుసూదన శర్మకు అందచేశారు. అనంతరం డాక్టర్ గురవారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ, “రాజా గారి ఆధ్వర్యంలో వచ్చిన ‘హాసం’ పత్రిక అంటే నాకెంతో ఇష్టం. అలానే ఆయన నిర్వహించిన వెబ్ సైట్ అంటే కూడా నాకెంతో మక్కువ. దానిని పునరుద్ధరించాల్సిందిగా వారి పిల్లలను కోరుతున్నాను. నాకు తెలిసి రాజా... తెలుగువారికి బినాకా గీత్ మాల అమీన్ సయానీ లాంటి వారు. ఆయన రాసిన ‘ఆపాత మధురం‘ తొలి భాగాన్ని నేను, పామర్రులోని నా స్నేహితురాలు డాక్టర్ భార్గవితో కలిసి ప్రచురించాను. ఇలా పుస్తకాలను ప్రచురించాలనే కోరిక నాకు మా బావ డాక్టర్ వర్రపసాద్ రెడ్డి నుండి అబ్బింది. రాజా గారు మరికొంతకాలం మనతో ఉండి ఉంటే 1971 వరకూ వచ్చిన పాటలను కూడా విశ్లేషించి ఉండేవారు. కనీసం ఆ పనిని మధుసూదనశర్మ గారు చేస్తే, దానిని పుస్తకంగా తీసుకొచ్చే బాధ్యతను నేను స్వీకరిస్తాను“ అని అన్నారు.

ఆత్మీయ అతిథి సి.మృణాళిని మాట్లాడుతూ, “రాజాగారు పాటను సంగీతపరంగా, సాహిత్యపరంగా లోతైన విశ్లేషణ చేసేవారు. సంగీత దర్శకుల బాణీని, గీత రచయితల పదాలను జాగ్రత్తగా గమనించి, వాటిని గురించి వివరించేవారు. ఇలాంటి విశ్లేషణల కారణంగా మన పద సంపద పెరుగుతుంది. సాహిత్యాన్ని ఎంతో పరిశోధన చేయబట్టే ఆయన అంతాలా దానిని వివరించే వారు అనిపిస్తుంది. ఓ పాటను అర్థం చేసుకోవడానికి, ఆస్వాదించడానికి శ్రవణ సంస్కారం అవసరం. అది ఆయన విశ్లేషణల ద్వారా మనలో మరింతగా పెరిగే ఆస్కారం ఉంది. ఏయే లక్షణాలు పాటను గొప్పగా తీర్చిదిద్దుతాయనేది రాజా గారు చెప్పగలిగేవారు. సహజంగా సంగీత దర్శకుడు, గీత రచయిత, గాయకుడు వారి పరిధిలోనే వాటిని గురించి చెప్పగలరు. కానీ రాజా ఆ ముగ్గురిని కలగలిపి లోతుగా విశ్లేషించేవారు. పాట మీద నిరంతరం పరిశోధన చేసిన రాజా గారు లాంటి వారు బహు అరుదు. పాటను విశ్లేషించే క్రమంలో ఆయన రసజగత్తులో పడిపోవడమే కాదు మనమూ అందులో పడిపోయేలా చేసేవారు. ఈ పుస్తకంలో ప్రతి పాటతో పాటు క్యూ ఆర్ కోడ్ పెట్టడం అనేది మంచి ప్రయత్నం. పాట గురించి చదవడంతో పాటు దానిని వినే ఆస్కారం కలిగించడం బాగుంది” అని అన్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్.పి. పట్నాయక్ మాట్లాడుతూ, “పాట ఎప్పుడు పుట్టింది? ఎలా పుట్టింది? అనే వివరాలను ‘పాట’ అనే కార్యక్రమం ద్వారా అందించాలని అనుకున్నాను.

## బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ మార్స్ పెట్ కేర్ డాగ్ షో మూడో ఎడిషన్‌ను ప్రకటించింది

హైదరాబాద్,మేజర్ న్యూస్: నగరంలోని మొట్ట మొదటి, పురాతన జంతు సంక్షేమ సంస్థలలో ఒకటైన బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్, పెంపుడు జంతువుల సంరక్షణ, పోషణలో అగ్రగామి మార్స్ పెట్ కేర్ లావ్లి మై ఇండియా డాగ్ షో మూడో ఎడిషన్ను ప్రకటించాయి. ఈ డాగ్ షో ఈ నెల 25 శనివారం మధ్యాహ్నం 3 గంటలకు దోమలగూడ లోని చైతన్య విద్యాలయంలో (రామకృష్ణ మిషన్ పక్కన) జరుగుతుంది. డాగ్ షో కేవలం బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ వార్షికోత్సవం మాత్రమే కాదు ,ఇండీ కుక్కల అందం , ప్రత్యేకమైన స్ఫూర్తిని హృదయపూర్వక వేడుకగా చేసుకుంటుంది. ఈ వార్షిక ప్రదర్శన ద్వారా బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్, మార్స్ పెట్ కేర్, తరచుగా విస్మరించే స్వదేశీ శునకాల సాటిలేని ఆకర్షణ, విశ్వసనీయత గురించి అవగాహన కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. డాగ్ షో అనేది ప్రతి స్వదేశీ కుక్కకు ప్రేమపూర్వకమైన యజమాని వచ్చేలా చూడటానికి ఒక ఉద్యమం. ఇక్కడ అవి మన జీవితాలకు తీసుకొచ్చే ప్రత్యేకమైన ఆనందం కోసం వాటికి విలువ ఇచ్చి, ఆదరిస్తారు.

ఈ సందర్భంగా బ్లూక్రాస్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు, ఛైర్పర్సన్ అమల అక్కినేని మాట్లాడుతూ,స్వదేశీ కుక్కలు మన సమాజంలో ఒక భాగంగా ఉన్నాయి. నగరాల్లో ఎక్కువ మంది తాము ఎంత ప్రత్యేకమో తెలుసుకోవడం అద్భుతం. స్వదేశీ కుక్కలు ప్రేమగా, అంకితభావం తో ఉండటమే కాకుండా కఠినమైన పరిస్థితులు తట్టకుంటుంది,నిర్వహణ వ్యయం కూడా తక్కువ. ఇవి ఏ ఇంటికైనా సరిగ్గా సరిపోతాయి. మార్స్ పెట్ కేర్ మద్దతుతో ’లవ్ మై ఇండీ డాగ్ షో’ ఈ అద్భుతమైన కుక్కల కోసం తమ ఇళ్లను, హృదయాలను తెరిచిన అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపైకి తెస్తుంది. స్వదేశీ కుక్కలను తమ కుటుంబాలకు తీసుకొచ్చే బేషరతు ప్రేమను పంచుకోవడానికి, దత్తత తీసుకునేవారికి సహాయక సమాజాన్ని నిర్మించడానికి ఇది ఒక ప్రదేశం. మేము ఈ సంవత్సరం మూడో ఎడిషన్ కోసం సిద్ధమవుతున్నప్పుడు, పెరుగుతున్న మద్దతు, పెంపుడు తల్లిదండ్రులు పంచుకున్న స్ఫూర్తిదాయక కథలకు నేను చాలా ముగ్ధురాలినయ్యాను. జనవరి 25న మరిన్ని స్వదేశీ కుక్కలు వెలుగులోకి వచ్చి ఈ అద్భుతమైన లవ్లి మై ఇండి కమ్యూనిటీని నిర్మించడం కొనసాగించడానికి నేను వేచి ఉండలేనని తెలిపారు. ఈ కార్యక్రమం పెంపుడు కుక్కల యజమానులకు... వారి స్వదేశీ కుక్కల ప్రత్యేకమైన కథలు, సాహసాలను పంచుకోవడానికి ఒక వేదికను అందిస్తుంది. స్వదేశీ కుక్కల హృదయపూర్వక ప్రదర్శన కోసం హాజరైనవారు ఎదురుచూడవచ్చు, వారి తెలివితేటలు, ఆకర్షణ, ప్రియమైన వ్యక్తిత్వాలను హైలైట్ చేస్తుంది. ఇంతకుముందు సంవత్సరాల లాగే నిర్వాహకులు కుక్కలన్నింటికీ సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణాన్ని, నీరు, సురక్షితమైన




స్థలం, అత్యవసర పశువైద్య సహాయాన్ని అందిస్తారు. ఈ ప్రదర్శనలో విశ్వసనీయ భాగస్వామి అయిన మార్స్ పెట్ కేర్ ఇండియా స్పాన్సర్ చేసిన అనేక బహుమతులతో స్వదేశీ కుక్కలు పాల్గొనడానికి అనేక విభాగాలు ఉన్నాయి. ప్రవేశం ఉచితం అయినా రిజిస్ట్రేషన్ తప్పనిసరి. చైతన్య విద్యాలయం అందించిన పెంపుడు జంతువుల స్నేహపూర్వక వేదిక, ఈ కారుణ్య, జంతు-స్నేహపూర్వక లక్ష్యానికి మద్దతు ఇస్తుంది. మీరు మీ స్వదేశీ పెంపుడు కుక్కను ://./38 వద్ద నమోదు చేసుకోవచ్చు లేదా వివరాల కోసం సంస్థను సంప్రదించవచ్చు. హైదరాబాద్కు చెందిన మార్స్ పెట్ కేర్, బ్లూ క్రాస్ సంస్థలు తమ అర్థవంతమైన సహకారాన్ని కొనసాగిస్తున్నాయి. జంతు సంక్షేమం, కమ్యూనిటీ ఔట్ రీచ్, న్యాయవాదాలలో భాగస్వామ్య నైపుణ్యంతో,వారి భాగస్వామ్యం సానుకూల మార్పునకు అనుకూలమైన శక్తిగా ఉంది. మార్స్ పెట్ కేర్ మేనేజింగ్ డైరెక్టర్ సలిల్ మూర్తి★ మాట్లాడుతూ, ఇండీ డాగ్ షో మొదలుపెట్టినప్పటి నుంచి బ్లూక్రాస్ మాకు ఎంతో మద్దతు ఇస్తోంది. రెండు దశాబ్దాలుగా వారితో అనుబంధం ఉండడం గౌరవంగా భావిస్తున్నాను. మార్స్ పెట్ కేర్ ద్వారా పెంపుడు జంతువులకు ఒక మెరుగైన ప్రపంచాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కుక్కలు చాలా బలమైనవని, ప్రేమగా ఉంటాయని, అద్భుతమైన స్నేహితులని మార్స్ పెట్ కేర్ సర్వే 2024లో పాల్గొన్నవారిలో 70% మంది చెప్పారు.

## ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కలిసిన ఆర్టిస్ట్స్ యూనియన్ అధ్యక్షులు టైగర్ రాజు



### యూనియన్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి సహకరించాలని కోరిన రాజు

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని తెలుగు సినీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ అధ్యక్షులు, తెలంగాణ టైగర్ గ్రూప్ అధ్యక్షులు కే.శోభరాజు (టైగర్ రాజు) మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి, యూనియన్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి సహకరించాలని రాజు కోరారు. 24 క్రాఫ్ట్స్ లో ఆర్టిస్ట్ యూనియన్ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఇందుకు ప్రభుత్వ సహాయం అవసరమని టైగర్ రాజు విజ్ఞప్తి చేశారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు : ఎంపిడివో బన్సిలాల్




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 21) : గ్రామాలలో ఉన్న అర్హులైన నిరుపేదలందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని ఎంపిడివో బన్సిలాల్ అన్నారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలో అధికారులు గ్రామస్థులతో కలసి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా పాలనలో భాగంగా రే షన్ కార్డులు, ఇండ్ల కోసం ధరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామస్థుల సమక్షంలో చదివి వినిపించారు. ఇండ్లు, రేషన్ కార్డులు లేని పేదలను గుర్తించేందుకు ప్రభుత్వం గ్రామసభలను ఏర్పాటు చేసి వివరాలు సేకరిస్తునట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో నిజమైన లబ్దిదారులు తమ దృష్టికి రాని వారు ఎవరైనా ఉంటే గ్రామ సభల్లో దరఖాస్తులు అందజేయాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి తేజస్విని గౌడ్,అంబా భవాని ఆలయ కమిటీ చైర్మెన్ రాజు, మాజీ ఎంపిటిసి శ్రీశైలం, మాజీ వార్డు సభ్యులు శ్రీపాధరెడ్డి, బుడ్డ నర్సింహ్మ, గ్రామ కమిటీ సభ్యులు సునీత, కృపాదరెడ్డి, శివ, యూసుఫ్, బాలయ్య,ఏఈవో తేజ్ కుమార్ పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో మాస్టర్ చెఫ్ కార్యక్రమం




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 21): పట్టణంలోని నారాయణ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులలచే యాజమాన్యం మాస్టర్ చెఫ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా పాఠశాల ఏజిఎం వెంకట్ రెడ్డి, ప్రైమరీ కోఆర్డినేటర్ రీనా గుప్తా హాజరయ్యారు. మాస్టర్ చెఫ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో 5 వ తరగతి చదువుతున్న విద్యార్థులు పలు రకాల వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. ఇందులో బాగంగా బేల్‌పురి, ఫ్రూట్ సలాడ్, పానీ పూరి, స్ప్రౌట్ సలాట్, వెజిటేబుల్ సలాట్, జిలేబి, గులాబ్ జామ్, పరమాన్నం, కర్డ్ రైస్ వంటి విద్యార్థులు చేసిన వంటకాలు నోరూరించాయి. విద్యార్థులకు ఆహార పదార్థాల పట్ల, అందులో ఉండే పోషక విలువల పట్ల అవగాహన కల్పించే కార్యక్రమంలో బాగంగా మాస్టర్ చెఫ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు యాజమాన్యం తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించినందుకు గాను పాఠశాల ప్రిన్సిపల్ మాధవి విద్యార్థుల తల్లితండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ కోఆర్డినేటర్ నితిన్ కుమార్ రెడ్డి, ఏవో శ్రీధర్, ఏడి నేత్ర, వైస్ ప్రిన్సిపల్ సంధ్యారాణి, అనసూయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదలకు న్యాయం జరిగేటట్టు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులను ప్రశ్నించాలి...?

★తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష బి ఆర్ఎస్ పార్టీ నేతల అక్రమ అరెస్టులు



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 21): మీర్పేట్ పరిధిలో జరగబోయే వార్డ్ సభలలో పేదలకు న్యాయం జరిగేటట్టు భారత రాష్ట్ర సమితి తెలంగాణ మాజీ మంత్రి నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదేశినానుసారంగా బి ఆర్ఎస్ తరపున అధికారులను ప్రశ్నించాలని కార్పొరేషన్ బీఆర్ఎస్ నాయకులకు అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి పిలుపునిచ్చారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులను అక్రమంగా హౌస్ అరెస్ట్ లు చేయడం సమంజంకాదని హెచ్చరించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే మొఖం చాటేసిన దొంగ ప్రభుత్వం అని అన్నారు. వీరిని ఎక్కడ నిలదీస్తారో అనే భయంతో ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఎక్కడికక్కడ గృహ నిర్బంధనలు చేస్తున్నారు. అందులో భాగంగా మీర్పేట్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇలాంటి మీ దొంగ అరెస్టులకు మేము భయపడం అరెస్టులతో మమ్ములను మా నాయకులను మా కార్యకర్తలను తాత్కాలికంగా ఆపొచ్చు కానీ సామాన్య ప్రజలలో ప్రభుత్వ వ్యతిరేకతను కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రజలలో వచ్చిన చైతన్యాన్ని మీరు ఆపలేరని అన్నారు.

# చీకట్లో 40 కుటుంబాలు: విద్యుత్ సమస్యపై ప్రజల ఆగ్రహం

**విద్యుత్తు కనెక్షన్ల మంజూరు తప్పనిసరి : ఏఈ మురళీ కృష్ణ**

కీసర, జనవరి 21: చీర్యాల డబుల్ బెడ్రూం కాలనీలో విద్యుత్తు సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. సుమారు 40 కుటుంబాలు రెండవ రోజు కూడా చీకట్లోనే జీవనం సాగిస్తున్నారు. విద్యుత్తు లేక జనజీవనం కష్టసాధ్య మైపోయింది. విద్యుత్ శాఖ స్పందనలో జాప్యం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. మంగళవారం విద్యుత్తు అధికారి, తహశీల్దార్‌లను కలిసి వినతి చేశారు.

**ప్రజల ఆవేదన:**
"విద్యుత్తు లేకపోవడం వల్ల పిల్లల చదువులు నిలిచిపోయాయి. వృద్ధుల ఆరోగ్యం ప్రమాదంలో పడింది. రాత్రివేళ పాములు, తేళ్ల బెడదతో భయంకర పరిస్థితులు నెలకొన్నాయి," అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

**తహసీల్దార్ ఉత్తర్వులకు విరుద్ధంగా:**
తహసీల్దార్ అశోక్ కుమార్ విద్యుత్తు పునరుద్ధరణకు ఉత్తర్వులు పంపించినప్పటికీ, విద్యుత్ శాఖ నుంచి స్పందన లేకపోవడం స్థానికులను నిరాశపరిచింది.

**విపక్షాల విమర్శలు:** ప్రతిపక్షాలు ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించాయి. "పేదల ఇళ్ల కలను నాశనం చేస్తూ, వారి జీవితాలను చీకట్లోకి



విద్యుత్తు అధికారికి వినతిపత్రం అంద జేస్తున్న దృశ్యం

నెట్టింది," అంటూ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.

**విద్యుత్ శాఖ వివరణ:** విద్యుత్ అధికారి మురళీ కృష్ణ స్పందిస్తూ, "కనెక్షన్ల కోసం చట్టపరమైన అనుమతులు అవసరం. లబ్ధిదారులు పట్టా పత్రాలు సమర్పించి అనుమతిని పొందాలి. విద్యుత్తు కనెక్షన్లు మంజూరు లేకపోతే కనెక్షన్లు ఇవ్వడం సాధ్యం కాదు," అని స్పష్టం చేశారు.

**ప్రజల హెచ్చరిక:** విద్యుత్తు పునరుద్ధరణలో మరింత జాప్యం జరిగితే ఉద్యమానికి సిద్ధమవుతామని కాలనీవాసులు హెచ్చరించారు. మౌలిక సదుపాయాలు లేని జీవితాలు మరింత గడ్డు అవుతున్నాయని వాపోయారు.

**తక్షణ చర్యలు అవసరం:** ఈ సమస్యపై ప్రభుత్వం శీఘ్ర స్పందించి కాలనీవాసులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సభలు

## • ఎంపీడీవో డానియల్




బీరోలు గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో డానియల్

కోటపల్లి మేజర్ న్యూస్ (జనవరి 21): గ్రామాలలోని ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపీడీవో డానియల్ అన్నారు. మండలంలో 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో భాగంగా అన్నా సాగర్, ఇందోల్, బీరోల్, రాంపూర్ గ్రామాల లో గ్రామ సభలు నిర్వహించామన్నారు. నిర్వహించిన నాలుగు గ్రామసభలలో రైతు భరోసా 12, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 24, రేషన్ కార్డులు 115, ఇందిరమ్మ ఇండ్ల కు 51, మొత్తం నాలుగు గ్రామాల నుండి 202 ఫిర్యాదులు అందుకున్నామన్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును ఆన్లైన్ చేసి ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఏ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# వార్డు సభల సద్వినియోగం - అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**: చైర్మన్ చంద్రారెడ్డి**

కీసర,మేజర్ న్యూస్:తెలంగాణ ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రారంభించను న్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల వంటి ప్రతిష్ఠాత్మక సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ఈ రోజు 1, 2, 3, 4, 5, మరియు 6వ వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు.5వ వార్డులో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా చైర్మన్ చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడ మే లక్ష్యమని చెప్పారు. అర్హుల జాబితాల్లో అభ్యంతరాలను పరిశీలించేందుకు ఈ వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. జాబితాలో పేరు లేకపోతే వార్డు సభలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశానికి 5వ వా ర్డు కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. కమిషనర్ భాస్కర్ రెడ్డి, మేనేజర్ చంద్ర శేఖర్, 5వ వార్డు కార్యదర్శి రఘు రామ్, సహాయ




అధికారిణి శివానీ, సీనియర్ అసిస్టెంట్ విజయ లక్ష్మి, టెక్నీషియన్ రమణ కుమార్, డివిజన్ ఇంజనీర్ నరేంద్ర కుమార్, మరియు వార్డు సభ్యులు రమేష్, శాంతి లక్ష్మి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు ప్రగతికి సంబంధించిన అంశాలపై విస్తృత చర్చ జరిగింది. అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి



స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశంలో స్టేట్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ ఐవీ.సుబ్బారావు

బొంరాస్‌పేట్, జనవరి 21 (మేజర్‌న్యూస్): పాఠశాలల్లో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని స్టేట్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ ఐవీ.సుబ్బా రావు సూచించారు. మంగళవారం బొంరాస్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలపై ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో హరిలాల్, ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్‌లు జీవన్‌కుమార్, నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు: సాంబశివ రావు

**భోగారం గ్రామంలో పథకాల అమలుపై ప్రత్యేక గ్రామ సభ**

కీసర, మేజర్ న్యూస్ (జనవరి 21):కీసర మండలం భోగారం గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పథకాల అమలుపై ప్రత్యేక గ్రామ సభ మంగళవారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి యం. సాంబశివ రావు మాట్లాడుతూ, "అర్హులైన లబ్ధిదారులకు అన్ని సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా అందించడానికి ప్రభుత్వ విధానాలు కట్టుబడి ఉన్నాయి" అని అన్నారు. సభలో ముసాయిదా జాబితా ప్రజలకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. గ్యామా, మండల వ్యవసాయ అధికారిణి మాధవీలత, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, టీపీ జైపాల్, పంచాయతీ కార్యదర్శి గంగన్న పాల్గొన్నారు.




సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, లబ్ధిదారులు హాజరై, పథకాల అమలు పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందుతుంది: రామిడి స్వప్న విజయ్ రెడ్డి

**కీసర ఇందిరమ్మ ఇండ్ల కమిటీ అధ్యక్షురాలుగా రామిడి స్వప్న విజయ్ రెడ్డి నియామకం**



కీసర,మేజర్ న్యూస్:పేదల సంక్షేమమే బాసటగా పరిపాలనలో ముందుకు సాగుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన అని కీసర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు,ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యురాలు రామిడి స్వప్న విజయ్ రెడ్డి పేర్కొన్నారు. కీసరలో అర్హులైన ప్రతి ఒకరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని కీసర ఇందిరమ్మ తెలియజేశారు. ఇళ్ల కమిటీ సభ్యురాలు మంగళవారం కీసర ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులుగా రామిడి స్వప్న విజయ్ రెడ్డి, టి. సంతోషి. ముద్దం వెంకటేష్. కర్రె భిక్షపతి. చెర్లపల్లి కృష్ణ రెడ్డి. కన్వీనర్ గా కీసర పంచాయతీ గంగన్న ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రామిడి స్వప్న విజయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికి దశల వారిగా ఇళ్లు కేటాయిస్తామన్నారు. అదే విధంగా సొంత స్థలం ఉన్న వారికి 5 లక్షలు ఆర్థిక సహాయం అదే విధంగా కృషి చేస్తామన్నారు. అంతే గానీ రాజకీయ లబ్ది కొరకు కల్ల బొల్లి, మాయ మాటలు నమవద్దని కీసర ప్రజలకు ఆమె సూచించారు.

## నాగారం వార్డ్ 17లో రూ.18.50 లక్షలతో కమ్యూనిటి హాల్ ప్రారంభం : మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి



కీసర,మేజర్ న్యూస్(జనవరి,21): నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెం.17 న్యూ హనుమాన్ నగర్ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులతో రూ.18.50 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటి హాల్‌ను చైర్ పర్సన్ కౌకుట్ల చంద్రా రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ, కమ్యూనిటి హాల్ వల్ల కాలనీవాసులకు వివిధ సామాజిక కార్యక్రమాలకు అనుకూలమైన వేదిక లభిస్తుందని, ప్రజల అభివృద్ధి కోసం మరిన్ని ప్రాజెక్టులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన వార్డు సభను పరిశీలించిన మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

కీసర, మేజర్ న్యూస్ (జనవరి 21):నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు ఆర్.ఎల్.నగర్‌లో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధికా గుప్తా, చైర్మన్ చంద్రా రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ, అర్హులైన ప్రతి



ఒక్కరికీ రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను తెలియజేయడంతో పాటు, పరిష్కారాలకు సూచనలు, అభ్యర్థనలు అందజేశారు.సభలోజి కమిషనర్ భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యులు, మున్సిపల్ అధికారులు, మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.